

# ఎల్లో సింగం
YELLOW SINGAM



డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 200 | పేజీలు 12 | వెల 4/- | శనివారం 19 జూలై 2025





# గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఏపీ!

## ఆంధ్రప్రదేశ్‌ను గ్రీన్ హైడ్రోజన్ కేంద్రంగా అభివృద్ధి చేస్తాం: సీఎం చంద్రబాబు

- పరిశోధన, పెట్టుబడులకు ఆహ్వానం..
- గ్రీన్ టెక్నాలజీలో ఏపీ ముందస్తు అడుగులు
- 2070 నాటికి నెట్-జీరో లక్ష్యంలో ఏపీ కీలక భాగస్వామి అవుతుంది
- అమరావతిలో గ్రీన్ హైడ్రోజన్ డిక్లరేషన్.. ఏడాదిలో అమలు సమీక్ష
- రూ.51 వేల కోట్ల పెట్టుబడుల ఒప్పందాలు.. హరిత ఆర్థికవ్యూహానికి బలమైన పునాది
- రెండు రోజుల్లో అమరావతి గ్రీన్ హైడ్రోజన్ డిక్లరేషన్
- తక్కువ ఖర్చుతో గ్రీన్ ఎనర్జీ, ప్రజలకు లాభదాయకమైన హైడ్రోజన్ పరిష్కారం
- విశాఖ, కాకినాడ, కృష్ణపట్నం కేంద్రాలుగా మారే అవకాశం
- ఇంధనరంగ సీఈఓలు, ఎండీలతో ముఖాముఖి
- గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు నాయుడు

ఆంధ్రప్రదేశ్‌ను గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా తీర్చిదిద్దతామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. తక్కువ ఖర్చుతో హరిత ఇంధనం ఉత్పత్తికి ఏపీ కేంద్రంగా మారబోతుందని హామీ ఇచ్చారు. పరిశోధనలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలతో గ్రీన్ ఎనర్జీ విప్లవానికి రాష్ట్రం శ్రీకారం చుట్టింది.





# సంపన్నులు సేవలో ముందుండాలి!

- పేదల భవిష్యత్ కోసం పీ4 ఉద్యమం
- సంపన్నులు ముందుకొస్తే, పేదరికం తగ్గుతుంది
- 15 లక్షల బంగారు కుటుంబాల లక్ష్యం
- 2029 నాటికి జీరో పావర్టీ లక్ష్యం
- సామాజిక బాధ్యతే నిజమైన లాభం
- సేవకు స్ఫూర్తిగా గేట్స్ ఫౌండేషన్
- జన్మభూమి నుంచి పీ4 దాకా.. సేవా మార్గం
- 47 వేల మార్గదర్శుల చేతుల్లో వెలుగు
- పేదలకు సంకల్పంతో చంద్రబాబు పిలుపు
- నాయకత్వం కేవలం పాలన కాదు, బాధ్యత!
- పీ-4 మార్గదర్శులకు విందులో సీఎం చంద్రబాబు

# నిధుల సాధనకు కృషి చేయండి

- రాష్ట్ర పురోగతికి ఎంపీలతో చక్కటి సమన్వయం అవసరం: సీఎం చంద్రబాబు
- సమయాన్ని సద్వినియోగం చేసుకోండి - అభివృద్ధికి మార్గం వేయండి!
- నిధుల సాధన కోసం కేంద్రాన్ని చక్కగా ఒప్పించండి
- పార్లమెంట్‌లో రాష్ట్ర హక్కుల కోసం ధీటుగా పోరాడండి
- ప్రజల ఆశలకు తగిన నాయకత్వం చూపండి: సీఎం
- నిరంతరంగా కేంద్రంతో సంప్రదింపులు.. రాష్ట్రానికి అభివృద్ధి దారి
- ఎంపీల హాజరు మెరుగ్గా ఉంది.. టీడీపీ దేశంలో ముందంజలో
- సమర్థ నాయకత్వంతో అభివృద్ధి చిట్టా
- టీడీపీ ఎంపీలతో భేటీలో సీఎం చంద్రబాబు స్పష్టమైన దిశానిర్దేశం



పేదరికాన్ని శాశ్వతంగా నిర్మూలించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు పీ-4 కార్యక్రమాన్ని సమాజంలో ప్రతి సంపన్నుడు బాధ్యతగా మెల్కొనాలనే ఆశయంతో ముందుకు తీసుకెళ్తున్నారు. లక్ష్యం - 2029 నాటికి పేదలెవరూ లేకుండా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దడం.

# నేడు తిరుపతికి సీఎం చంద్రబాబు

- స్వచ్ఛాంధ్ర మిషన్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరు
- రేణిగుంట ఘనవ్యర్థాల కేంద్రాన్ని పరిశీలించనున్న సీఎం
- కపిలేశ్వరస్వామి దర్శనం, ప్రతినిధులతో సమీక్షా భేటీ

**అమరావతి, జూలై 18(ఎల్లో సింగం):** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేడు తిరుపతిలో పర్యటించనున్నారు. ఈ రోజు తిరుపతిలో నిర్వహిస్తోన్న స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి హాజరవుతారు. రేణిగుంటలో ఘనవ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని పరిశీలించనున్నారు తిరుపతిలోని కపిలతీర్థంలో కపిలేశ్వరస్వామిని దర్శించుకోనున్న చంద్రబాబు.. కపిలతీర్థంలో నిర్వహించే స్వచ్ఛాంధ్ర ప్రతినిధులతో భేటీ అవుతారు. అనంతరం పోలీస్ పరేడ్ మైదానంలో ప్రజావేదిక నిర్వహించనున్న సీఎం చంద్రబాబు, అలిపిరిలో కంచికామకోటి మహామండపాన్ని సందర్శిస్తారు. ఒకరోజు పర్యటన ముగించుకుని శనివారం సాయంత్రం సీఎం చంద్రబాబు అమరావతికి చేరుకుంటారు.


యెల్లో సింగం ప్రింట్ మీడియా మరియు ఎలక్ట్రానిక్ మీడియా

మేము నియామకం చేస్తున్నాము

వీడియో ఎడిటర్ కావలెను

ఆసక్తి కలవారు : మీ resume ను కింద ఉన్న వాట్సాప్ నెంబర్ కి సెండ్ చేయండి



Contact Us 99490 93032

యెల్లో సింగం ప్రింట్ మీడియా




# గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఏపీ!

## ఆంధ్రప్రదేశ్‌ను గ్రీన్ హైడ్రోజన్ కేంద్రంగా అభివృద్ధి చేస్తాం: సీఎం చంద్రబాబు

- **పరిశోధన, పెట్టుబడులకు ఆహ్వానం..**
- **గ్రీన్ టెక్నాలజీలో ఏపీ ముందస్తు అడుగులు**
- **2070 నాటికి నెట్-జీరో లక్ష్యంబీ ఏపీ కీలక భాగస్వామి అవుతుంది**
- **అమరావతిలో గ్రీన్ హైడ్రోజన్ డిక్లరేషన్.. ఏడాదిలో అమలు సమీక్ష**
- **రూ.51 వేల కోట్ల పెట్టుబడుల ఒప్పందాలు.. హరిత ఆర్థికవ్యూహానికి బలమైన పునాది**
- **రెండు రోజుల్లో అమరావతి గ్రీన్ హైడ్రోజన్ డిక్లరేషన్**
- **తక్కువ ఖర్చుతో గ్రీన్ ఎనర్జీ, ప్రజలకు లాభదాయకమైన హైడ్రోజన్ పరిష్కారం**
- **విశాఖ, కాకినాడ, కృష్ణపట్నం కేంద్రాలుగా మారే అవకాశం**
- **ఇంధనరంగ సీఈఓలు, ఎండీలతో ముఖాముఖి**
- **గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు నాయుడు**

**అమరావతి, జూలై 18(ఎల్లో సింగం):**

హైడ్రోజన్ వ్యాలీగా ఆంధ్రప్రదేశ్‌ను తయారు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. గ్రీన్ హైడ్రోజన్‌పై పరిశోధనలు చేయాలని, ఆ రంగంలో పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. అందుకు తగిన మౌలిక సదుపాయాలను కల్పిస్తామని సీఎం స్పష్టం చేశారు. శుక్రవారం అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో నిర్వహించిన గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్‌లో ముఖ్యఅతిథిగా సీఎం చంద్రబాబు హాజరై ప్రసంగించారు. గ్రీన్ హైడ్రోజన్‌ను తక్కువ వ్యయంతోనే ఉత్పత్తి చేసేలా కొత్త సాంకేతికను అభివృద్ధి చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఈమేరకు యూనివర్సిటీలు, పరిశోధకులు ముందుకురావాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఈ అంశంపై సీఎం మాట్లాడుతూ.. "గ్లోబల్ వార్మింగ్ దృష్ట్యా గ్రీన్ హైడ్రోజన్ ప్రాధాన్యం పెరిగింది. పర్యావరణహితాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి పెద్ద ఎత్తున జరగాలి. 2070నాటికి కర్బనరహిత ఇంధనాలు వాడాలన్నది మన జాతీయ లక్ష్యం. తక్కువ ఖర్చుతో హరిత విద్యుత్ తయారీ, స్టోరేజ్‌పై దృష్టి సారించాలి. కేంద్రం కూడా గ్రీన్ హైడ్రోజన్ పరిశోధన, ఉత్పత్తికి అత్యధిక ప్రాధాన్యమిస్తోంది. కొత్త ఆవిష్కరణలను అందిపుచ్చుకునేందుకు ఏపీ ఎప్పుడూ ముందుంటుంది. ఇంధన ఖర్చు తగ్గాలి.. ప్రజలకు ప్రయోజనం చేకూరాలన్నదే ముఖ్యం. గ్రీన్ హైడ్రోజన్‌తో అతి తక్కువ ఖర్చుతో విద్యుత్ ఇవ్వడం సాధ్యం. 2030నాటికి 500 గిగావాట్ల గ్రీన్ హైడ్రోజన్ తయారీ లక్ష్యంగా ప్రధాని నిర్ణయించారు. గ్రీన్ హైడ్రోజన్ తయారీ లక్ష్యంలో ఏపీ ప్రముఖ భాగస్వామిగా ఉంటుంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

### గ్రీన్ హైడ్రోజన్.. గేమ్ ఛేంజర్

ఇంధన రంగంలో ప్రస్తుతం సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేలా పరిశోధనలు చేసి పరిష్కారం అన్వేషించాలని పరిశోధకులకు సీఎం పిలుపునిచ్చారు. సంప్రదాయ ఇంధన వనరుల కారణంగా తీవ్రమైన కాలుష్యం బారిన పడుతున్నామని నెట్ జీరో కార్బన్ లక్ష్యాల సాధనకు గ్రీన్ హైడ్రోజన్‌లాంటి ఇంధనమే సరైన పరిష్కారమని సీఎం అన్నారు. ఇక సమీప భవిష్యత్ అంతా గ్రీన్ హైడ్రోజన్‌దేనని.. ఇంధన రంగంలో అది గేమ్ ఛేంజర్‌గా మారుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అయితే తక్కువ ఖర్చుతో సామాన్యులు కూడా వ్యయం భరించేలా ఉండే దీనిని ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. ఏపీలోనూ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి ఇప్పటికే కార్యాచరణ ప్రారంభించామని ముఖ్యమంత్రి వెల్లడించారు. విశాఖలో ఎన్టీపీసీ సంస్థ గ్రీన్ హైడ్రోజన్ తయారు చేసేందుకు ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తోందన్నారు. అలాగే కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి కూడా త్వరలోనే ప్రారంభమవుతుందన్నారు. 3 గిగావాట్ల సామర్థ్యంతో ఎలక్ట్రోలైజర్ల ద్వారా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తితోపాటు ఏపీలో సౌర, పవన, పంప్డ్ విద్యుదుత్పత్తికి అపారమైన వనరులున్నాయని స్పష్టం చేశారు. అమరావతిలో కృత్రిమ మేథ కేంద్రంగా క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేస్తున్నామని.. రాష్ట్రాన్ని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగానూ తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి అన్నారు. రెండు రోజుల సదస్సు అనంతరం అమరావతి గ్రీన్ హైడ్రోజన్ డిక్లరేషన్‌ను ప్రకటిస్తామని.. ఏడాది తర్వాత డిక్లరేషన్ అమలుపై సమీక్షిస్తామని సీఎం వెల్లడించారు.

### గ్రీన్ హైడ్రోజన్ , గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తికి సీఎం సమక్షంలో రూ.51 వేల కోట్లకు ఒప్పందాలు

ఏపీలో గ్రీన్ హైడ్రోజన్ , గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేసేందుకు రెండు సంస్థలు ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో సదస్సు వేదికగా ట్రాన్సఫర్మేటివ్ అవగాహనా ఒప్పందాలను కుదుర్చుకున్నాయి. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం- ఆయా సంస్థల ప్రతినిధులు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. యూకేకు చెందిన యమ్నా సంస్థ రూ.16 వేల కోట్ల పెట్టుబడితో నెల్లూరు జిల్లా కృష్ణపట్నం వద్ద ఏడాదికి 1 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో ప్లాట్‌ను ఏర్పాటు చేసేందుకు ఎంఓయూ కుదుర్చుకుంది. అలాగే కేఎస్ఎహెచ్ ఇన్ర్వా సంస్థ మచిలీపట్నంలో 150 కిలోటన్నుల సామర్థ్యంతో గ్రీన్ హైడ్రోజన్, 600 కిలోటన్నుల గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి సామర్థ్యంతో ప్లాట్లను ఏర్పాటు చేయనుంది. దీనికోసం రూ.35 వేల కోట్ల రూపాయల్ని పెట్టుబడి పెట్టనుంది. అంతకుముందు సదస్సులో భాగంగా ఇంధన రంగానికి చెందిన వివిధ సంస్థల సీఈఓలు, ఎండీలతో ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖాముఖి భేటీ అయ్యారు. సదస్సుకు నీతి ఆయోగ్ సభ్యుడు వికె సారస్వత్, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తదితరులు హాజరయ్యారు.




## విలేకరులు కావలెను..

"ఎల్లో సింగం" తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాలకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్, అన్ని నియోజకవర్గాలకు ఆర్.సి ఇంచార్జ్ లు మరియు అన్ని మండలాలకు యంగ్ అండ్ డైనమిక్ రిపోర్టర్లు కావలెను..

చంద్రబాబు.. ఈ పేరు వింటేనే మనకు గుర్తొచ్చేది ఓ విజన్. ఓ నాయకుడిగా దూరదృష్టితో ఎప్పుడూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేలా నిరంతరం పరితపిస్తూ శ్రమిస్తుంటారు. ఆయనో విజనరీ లీడర్. అనుక్షణం కష్టపడే తత్వం ఆయన సొంతం. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. జాతీయ రాజకీయాల్లోనూ ఆయనకంటూ ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఇది కాదనలేని సత్యం. ఏడు పదుల వయస్సులోనూ అలుపెరుగని రాజకీయ నాయకుడు ఆయన. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం ఆయన నడుస్తున్న బాట అందరికీ మేలుకొలుపు. చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోనీ కొత్తగా కొలువుతీరిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, ప్రజలకు అందిస్తున్న పథకాలు ఎప్పటికప్పుడు "ఎల్లో సింగం" దినపత్రిక మీకు అందించబడుతుంది.. రాష్ట్ర ప్రభుత్వానికి మా వంతు బాధ్యతగా రాష్ట్ర మంత్రి మండలి తీసుకునే నిర్ణయాలు, ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసి ఆ పథకాలపై వారికి అవగాహన కల్పించి ప్రభుత్వంపై మంచి ఉద్దేశం కలిగించే విధంగా "ఎల్లో సింగం" ముందుకు వెళుతుంది. చంద్రబాబు నాయుడు గారి ఆశయాలు, ఆలోచనలు అనుగుణంగా మన రాష్ట్ర అభివృద్ధి కోసం "ఎల్లో సింగం" తో కలిసి ముందుకు వెళ్లాలనుకునే ఆసక్తి ఉన్న యువతీ, యువకులు మా దినపత్రికలో జాయిన్ అవ్వగలరు...

నిజాలను నిర్భయంగా వెలికితీసి, ప్రజలకు ప్రభుత్వానికి వారధిలాగా పనిచేసి, జర్నలిజం విలువలను కాపాడుతూ, తెలుగు ప్రజల లోగిళ్లలో, తెలుగు ప్రజల కోసం జర్నలిస్టుల గుండె చప్పుడుగా అమరావతి కేంద్రంగా దిగ్విజయంగా ప్రచురితమవుతున్న "ఎల్లో సింగం" దినపత్రిక కు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు, ఆర్.సి. ఇన్చార్జ్ లు మరియు అన్ని మండలా లకు యంగ్ అండ్ డైనమిక్ రిపోర్టర్లు కావలెను.

**మీరు పంపవలసినవి:**

1. బయోడేటా 2. ఆధార్ కార్డ్ 3. పాస్పోర్ట్ ఫోటో
4. గతంలో మీరు పని చేసినచో ఐడి కార్డ్

మీ వివరాలను ఈ క్రింది వాట్సప్ కు పంపగలరు: 99490 93032
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 99490 93032
మీ వివరాలను ఈ క్రింది మెయిల్ కు పంపగలరు..
Email Id: yellowsingamcbn@gmail.com
Website : https://www.yellowsingam.com

# నిధుల సాధనకు కృషి చేయండి

- రాష్ట్ర పురోగతికి ఎంపీలతో చక్కటి సమన్వయం అవసరం: సీఎం
- సమయాన్ని సద్వినియోగం చేసుకోండి - అభివృద్ధికి మార్గం వేయండి!
- నిధుల సాధన కోసం కేంద్రాన్ని చక్కగా ఒప్పించండి
- పార్లమెంట్‌లో రాష్ట్ర హక్కుల కోసం ధీటుగా పోరాడండి
- ప్రజల ఆశలకు తగిన నాయకత్వం చూపండి: సీఎం
- నిరంతరంగా కేంద్రంతో సంప్రదింపులు.. రాష్ట్రానికి అభివృద్ధి దారి
- ఎంపీల హాజరు మెరుగ్గా ఉంది.. టీడీపీ దేశంలో ముందంజలో
- సమర్థ నాయకత్వంతో అభివృద్ధి చిట్టా
- టీడీపీ ఎంపీల బేటీలో సీఎం చంద్రబాబు స్పష్టమైన దిశానిర్దేశం

**అమరావతి, జూలై 18(ఎల్లో సింగం):**
రాష్ట్రాభివృద్ధికి అవసరమైన నిధులు, ప్రాజెక్టుల సాధనకు కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంపీలకు సూచించారు. ఉండవల్లి క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. సమావేశానికి మంత్రి నారా లోకేష్, ఎంపీలు హాజరయ్యారు. సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ... 'పార్లమెంట్ సమావేశాలను సద్వినియోగం చేసుకోవాలి. రైతులకు మద్దతు ధర, నదీ జలాలు, పారిశ్రామికీకరణ వంటి అంశాలను పార్లమెంట్‌లో లేవనెత్తాలి. ఆయా అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలను వివరించడంతోపాటు కేంద్రం నుంచి ఆశిస్తున్న సాయాన్ని పార్లమెంట్ ద్వారా కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలి' అని సీఎం చంద్రబాబు అన్నారు.

### మన ఎంపీల పనితీరు బాగుంది

'పార్లమెంట్‌లో మన ఎంపీల పనితీరు బాగుంది. క్రమం తప్పకుండా సమావేశాలకు హాజరవుతున్నారు. చర్చించే అంశాలపై రాష్ట్ర వాదనను సమర్థవంతంగా వినిపిస్తున్నారు. పార్లమెంట్ సభ్యుల హాజరులో దేశవ్యాప్తంగా సగటున 85శాతం ఉండగా టీడీపీ సభ్యులది 86.2 శాతం హాజరుతో అగ్రస్థానంలో ఉన్నారు. చర్చల్లో పాల్గొనడం, ప్రశ్నలు అడగటంలోనూ తెలుగుదేశం ఎంపీలు తొలిస్థానంలో ఉన్నారు. పార్లమెంట్‌లో రాష్ట్రానికి సంబంధించిన అంశాలను ప్రస్తావించడంతోపాటు ప్రధాని మోదీ చేస్తున్న మంచి పనులను కూడా సభలో ప్రస్తావించాలి. సరైన సమయంలో సరైన వ్యక్తి ప్రధానిగా ఉన్నారు. ఆపరేషన్ సిందూర్‌తో టెర్రరిస్టులకు గట్టి సమాధానమిచ్చారు.





ఆపరేషన్ సిందూర్, ఎమర్జెన్సీకి 50 ఏళ్లవంటి అంశాలపై జరిగే చర్చలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ తీరును సమర్థించాలి' అని సీఎం చంద్రబాబు ఎంపీలకు సూచించారు.

### రాష్ట్ర సమస్యలపై నిరంతరం సంప్రదింపుల జరపాలి

'ఎంపీలకు కొన్ని శాఖల వారీగా బాధ్యతలు అప్పజెప్పాం. మీకు కేటాయించిన విభాగాలకు సంబంధించిన సమస్యలు, పెండింగ్ అంశాలపై కేంద్రమంత్రులతో నిరంతరం మాట్లాడాలి. రాష్ట్ర యంత్రాంగంతోనూ సమన్వయం చేసుకోవాలి. నిరంతరం సంప్రదింపులు జరపడం వల్లే నరేగాకు సంబంధించి రూ.180 కోట్ల ఎన్ఆర్ఈజీఎస్ బిల్లులను తిరిగి ప్రక్రియలో పెట్టగలిగాం. ఇదేవిధంగా జల్ జీవన్ మిషన్, ఆరోగ్య మిషన్‌వంటి పథకాలపైనా దృష్టిపెట్టి అదనపు నిధుల సాధనకు కృషి చేయాలి. అలాగే ప్రతి అంశంపై ఎంపీలు పూర్తి అవగాహన కలిగి ఉండాలి, సమాచారాన్ని సిద్ధంగా ఉంచుకోవాలి. జరిగే రాజకీయ పరిణామాలపై ఎప్పటికప్పుడు దృష్టిపెట్టాలి. నేను కచ్చితమైన సమాచారంతో ఉండబట్టే ఢిల్లీలో జరిగిన తెలుగురాష్ట్రాల సీఎంల సమావేశంలో రాష్ట్రానికి మేలు కలిగేలా వాదనలు వినిపించగలిగాను' అని మార్గనిర్దేశనం చేశారు.

### ప్రజలతో మరింత మమేకమవ్వండి

'రాష్ట్రం సంక్షోభంలో ఉన్న సమయంలో ప్రజలు మనకు ఓట్లు వేసి అధికారమిచ్చారు. పెద్ద సంఖ్యలో ఎంపీలను ఇచ్చారు. దీన్ని మనం రాష్ట్రాభివృద్ధికి వినియోగించుకోవాలి. ఎంపీలు ప్రజలతో మమేకమై పనిచేయాలి. అనవసర విషయాల్లో ఎంపీలు ఎక్కడా జోక్యం చేసుకోవద్దు. వన్ టైం ఎంపీలుగా ఉండేలా ప్రవర్తించవద్దు. ప్రజలు పెట్టుకున్న ఆకాంక్షల మేరకు మీరు పని చేయాలి. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మన రాష్ట్రానికి ప్రధాని మోదీ మూడుసార్లు రాష్ట్రానికి వచ్చారు. యోగాంధ్రవంటి ప్రతిష్టాత్మక కార్యక్రమంలో పాల్గొన్నారు. వీటిని మనం విజయవంతం చేశాం. జాతీయస్థాయిలో రాష్ట్ర ఇమేజ్ పెరిగింది. దీన్ని మనకు అనుకూలంగా మలుచుకోవాలి. మామిడి రైతులకు కేంద్రంనుంచి అందాల్సిన సాయం వచ్చేలా చూడాలి. పల్ప్ పరిశ్రమలకు జీఎస్టీ తగ్గించే అంశంపైనా సంప్రదింపులు జరపాలి. ఇటీవల ఏపీలో జరిగిన పరిణామాలను వివరించాలి. రాష్ట్రంలో జరుగుతున్న ప్రగతిని పార్లమెంట్ దృష్టికి తీసుకెళ్లాలి. సమయానుకూలంగా వ్యవహరించి సభలో క్వాంటమ్ వ్యాలీ, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ, జనాభా నిర్వహణ, పీ-4 వంటి అంశాలను వివరించేందుకు ప్రాధాన్యతనివ్వాలి. ఇదే సమయంలో నేరపూరిత రాజకీయ అంశాల ప్రస్తావన వచ్చినప్పుడు రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను వివరించాలి' అని అన్నారు.

### క్రిమినల్స్‌తో రాజకీయం చేయాల్సివస్తోంది

ఎంపీలతో సమావేశం సందర్భంగా సీఎం చంద్రబాబు ఇటీవల జరిగిన కొన్ని పరిణామాలను ప్రస్తావించారు. క్రిమినల్స్ రాజకీయాల్లోకి వస్తే ఎలా ఉంటుందనేది జగన్ ప్రవర్తనతో అర్థమవుతోందని చెప్పారు. 'జగన్ కారుకింద పడి తన భర్త చనిపోయాడని సింగయ్య భార్య ఫిర్యాదు చేస్తే... ఆ కేసులో నిందితుడిగా ఉన్న జగన్ సింగయ్య కుటుంబాన్ని పరామర్శ పేరుతో తన ఇంటికి పిలిపించుకుని 'లోకేష్ తనకు కోటి రూపాయలు ఇస్తానని ఆశచూపారు... అందుకే కేసు పెట్టాను' అని బెదిరించి మరీ ఆమెతో చెప్పించారు. వివేకా హత్య సమయంలోనూ ఇదే తరహా డ్రామా ఆడారు. వివేకా చనిపోయారని నేను బాధపడితే నాపైనే ఆరోపణలు చేశారు. నారాసుర రక్తచరిత్ర అంటూ కథనాలు రాశారు. సీఎంగా ఉన్న నాపైనే హత్యారోపణలు చేసే ధైర్యం చేశారంటే ఎంత బరితెగించినవాళ్లో అర్థం చేసుకోవాలి. మన దురదృష్టంకొద్దీ అలాంటి వాళ్లతో రాజకీయం చేయాల్సి వస్తోంది. ఇలాంటి విషయాలను దృష్టిలో పెట్టుకుని ఎంపీలుగా మీరూ అప్రమత్తంగా ఉండి ప్రజలను చైతన్యం చేయాలి' అని సీఎం ఎంపీల సమావేశంలో అన్నారు. ఢిల్లీలో తెలుగు రాష్ట్రాల సీఎంల సమావేశ అంశాలను ఎంపీలకు ముఖ్యమంత్రి వివరించారు.

## మహీంద్రా యూనిట్‌కు ఏపీ సిద్ధం

- తెలుగు యాడ్ నచ్చింది, ఏపీలో వాహన యూనిట్ పెట్టండి" అని లోకేష్ ట్వీట్
- ఆనంద్ మహీంద్రా తెలుగు ట్వీట్‌కు మంత్రి లౌకిక స్పందన
- ఆంధ్రప్రదేశ్‌కి ఉన్న అపార ఆటోమొటివ్ అవకాశాలు వివరించేందుకు ఆహ్వానం
- సన్‌రైజ్ స్టేట్‌లో తయారీ యూనిట్ ఏర్పాటు చేసేందుకు సదవకాశం
- ప్రతినిధి బృందాన్ని పంపితే పూర్తి సహకారం అందిస్తాం

**అమరావతి, జూలై 18(ఎల్లో సింగం):**
మహీంద్రా కంపెనీ తెలుగుతో విడుదల చేసిన ప్రకటనపై విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ అభినందనలు తెలిపారు. ఈ ప్రకటనపై సంస్థ అధినేత ఆనంద్ మహీంద్రా తెలుగులో చేసిన ట్వీట్‌పై మంత్రి లోకేష్ కూడా ట్వీట్ ద్వారా స్పందించారు. ఆనంద్ మహీంద్రాను ప్రశంసిస్తూ ఎక్స్లో పోస్ట్ చేశారు. అదే సమయంలో రాష్ట్రంలో మహీంద్రా వాహనాల తయారీ యూనిట్ ఏర్పాటు చేయాలంటూ విజ్ఞప్తి చేశారు. మహీంద్రా వాహనాల తయారీ యూనిట్ ఏర్పాటుకి ఏపీలో అపారమైన అవకాశాలు ఉన్నాయన్నారు.

తెలుగు యాడ్ నచ్చింది సార్. మీ వాహనాలకు ఏపీ పెద్ద మార్కెట్. మీ ప్రకటన కూడా అందరికీ కచ్చితంగా నచ్చుతుందని నేను నమ్మకంతో ఉన్నా. ఇదే సమయంలో మా రాష్ట్రానికి మీకు ఆహ్వానం పలుకుతున్నా. మా రాష్ట్రంలోని అధునాతన ఆటోమోటివ్ ఎకో సిస్టం, పెద్ద మార్కెట్లు సద్వినియోగం చేసుకునేలా ఆలోచించండి. సన్‌రైజ్ స్టేట్ ఆంధ్రప్రదేశ్‌లో మహీంద్రా తయారీ యూనిట్ ఏర్పాటు అంశాన్ని పరిశీలించండి. మీ ప్రతినిధి బృందాన్ని పంపిస్తే రాష్ట్రంలో సమృద్ధిగా ఉన్న అవకాశాలను వివరిస్తానని మంత్రి లోకేష్ ఆహ్వానం పలికారు.

## దేశాన్ని తలకిందులుచేసిన మద్యం మాఫియా

**ఈడీ త్వరితగతిన విచారణ జరపాలి - టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి**

**నెల్లూరు, జూలై 18(ఎల్లో సింగం):**
ఏపీ మద్యం కుంభకోణం టీడీపీ అంతర్జాతీయ స్థాయికి చేరిందని పొలిట్బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్ర మోహన్రెడ్డి తెలిపారు. మోదీ పెహల్గాం టెర్రరిస్టపై తీసుకున్న చర్యలు చూశాం..అలాగే ఆర్థిక ఉగ్రవాదులపై కూడా చర్యలు తీసు కోవాలని ప్రజలు కోరుతున్నారు.. ఈడీ అధికారులు చిన్న చిన్న వాటిపై చర్యలు తీసుకుంటా రు. కానీ మద్యం కుంభకోణంలో చాలా మంది పేదల ప్రాణాలు పోయాయి. ఢిల్లీ లిక్కర్ కేసు, కాళేశ్వ రంపై ఈడీ విచారణ చేపడుతుంది.. అలాగే ఏపీలో జరిగిన భారీ లిక్కర్ స్కాంపై కూడా చర్యలు తీసుకో వాలని కోరారు. రూ.3200 కోట్ల మద్యం కుంభకోణం.. 30వేల మంది ప్రాణాలు బలిగొన్న ఈ వ్యవ హారంపై త్వరితగతిన విచారణ జరగాలని డిమాండ్ చేశారు. ఈ కేసులో వైసీపీ నేతల దోపిడీ దేశ సరిహ ద్దులు దాటింది..ఆ డబ్బు సరిహద్దులు దాటించిన వైసీపీ నేతలకు గోల్డ్ మెడల్ ఇవ్వాలి. రూ.50 కోట్లు పెట్టి కుక్క పిల్లను కొన్నాను అని ఒక వ్యక్తి సోషల్ మీడియాలో పెడితే అది ఫేక్ అని తెలియక ఈడీ వెంటనే స్పందించింది. అలాగే ఏపీ మద్యం కుంభకోణంపై కూడా విచారణ చేయాలని కోరారు.

# సంపన్నులు సేవలో ముందుండాలి!

- పేదల భవిష్యత్ కోసం పీ4 ఉద్యమం
- సంపన్నులు ముందుకొస్తే, పేదరికం తగ్గుతుంది
- 15 లక్షల బంగారు కుటుంబాల లక్ష్యం
- 2029 నాటికి జీరో పావర్టీ లక్ష్యం
- సామాజిక బాధ్యతే నిజమైన లాభం
- సేవకు స్ఫూర్తిగా గేట్స్ ఫౌండేషన్
- జన్మభూమి నుంచి పీ4 దాకా.. సేవా మార్గం
- 47 వేల మార్గదర్శుల చేతుల్లో వెలుగు
- పేదలకు సంకల్పంతో చంద్రబాబు పిలుపు
- నాయకత్వం కేవలం పాలన కాదు, బాధ్యత!
- పీ-4 మార్గదర్శులకు విందులో సీఎం చంద్రబాబు




**అమరావతి, జూలై 18(ఎల్లో సింగం):**

ముఖ్యమంత్రిగా ఇప్పటివరకు ఎన్నో కార్యక్రమాలు చేపట్టినా... జీరో పావర్టీ పీ–4 కార్యక్రమం తన మనసుకు దగ్గరగా ఉన్న కార్యక్రమమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. పీ–4 కార్యక్రమంలో భాగంగా పేదలకు సాయం చేసేందుకు ముందుకు వచ్చిన మార్గదర్శులకు శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో సీఎం విందు ఇచ్చారు. ఈ సందర్భంగా వారితో చంద్రబాబు మనసు విప్పి మాట్లాడారు. పీ–4 కార్యక్రమంపై తన ఆలోచనలను.. తాను పెట్టుకున్న లక్ష్యాలను పంచుకున్నారు. పీ–4పై మార్గదర్శుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. 'సంపన్నులు చేస్తే.. పేదరికం తగ్గుతుంది. ఈ ఏడాది ఆగస్ట్ 15కల్లా 15 లక్షలమంది బంగారు కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకునేలా చూడాలనేది తన సంకల్పం. ఇందుకు సంపన్నులు, కార్పొరేట్ సంస్థలు, పారిశ్రామిక వేత్తలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి రావాలి. అంబేద్కర్ నుంచి అబ్దుల్ కలాం వరకు ఎంతో మందిని ఉన్నత స్థానానికి ఎదిగేలా చేసేందుకు వారి జీవితంలో ఎవరో ఒకరు సాయం చేశారు. సమాజంలో విజయం సాధించిన అందరూ సామాజిక బాధ్యతగా సమాజం కోసం తిరిగి ఖర్చు పెట్టాలి. గేట్స్ ఫౌండేషన్ ఈ విషయంలో స్ఫూర్తిగా నిలుస్తుంది. 2029నాటికి రాష్ట్రంలో పేదరికం లేకుండా చూసేందుకు కృషి చేస్తున్నాను. రాష్ట్రంలో ఇప్పటివరకు 5 లక్షల బంగారు కుటుంబాలను గుర్తించాం. వీరికి సాయం చేసేందుకు 47 వేలమంది మార్గదర్శులుగా నమోదు చేసుకున్నారు' అని ముఖ్యమంత్రి వివరించారు.

## నాడు జన్మభూమి... నేడు పీ-4

'47 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నాను. నేను ముఖ్యమంత్రి అయిన తర్వాత రెండో విడత సంస్కరణలు తీసుకురావడం జరిగింది. ఐటీకి పెద్దపీట వేశాను. విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చాను. ఇవన్నీ మంచి ఫలితాలను ఇచ్చాయి. తెలుగు ప్రజలు అన్నింటా అభివృద్ధి చెందారు. సంపద సృష్టించ గలిగాం. దీంతో సంక్షేమ– అభివృద్ధి కార్యక్రమాలు చేయగలిగాం. అలాగే, జన్మభూమివంటి కార్యక్రమం ద్వారా అందరినీ అభివృద్ధిలో భాగస్వాముల్ని చేశాం. రాష్ట్రంలో అట్టడుగున ఉన్న 20 శాతం పేదలను ఆర్థికంగా, సామాజికంగా పైకి తీసుకురావాలన్నదే నా సంకల్పం. పేదల భవిష్యత్ బంగారుమయం చేసేందుకు పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం' అని సీఎం అన్నారు. సీఎం చంద్రబాబు చేపట్టిన కార్యక్రమాన్ని పలువురు మార్గదర్శులు ప్రశంసించారు. ముఖ్యమంత్రి ఆలోచనలకు.. ఆశయాలకు తాము అండగా ఉంటామన్నారు. పేదల కోసం ఇంతగా ఆలోచన చేసిన నాయకుడిని గతంలో తామెప్పుడూ చూడలేదని కొనియాడారు. కార్యక్రమంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, స్వర్ణాంధ్ర–పీ–4 ఫౌండేషన్ వైస్ ఛైర్మన్ కుటుంబరావు, ప్రణాళిక శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. శ్రీని రాజు, రవి సన్నారెడ్డి–శ్రీ సిటి, అనిల్ చలమలశెట్టి– గ్రీన్కో, డాంగ్ లీ– కియా మోటార్స్, పీవీ కృష్ణారెడ్డి– మెగా ఇంజనీరింగ్, ఏపీవీ రంగరాజు–ఎన్‌సిసి, వీవీఎన్ రావు– జీఎమ్మార్, సజ్జన్ కుమార్ గోయెంకా– జయరాజ్ ఇస్పాత్ లిమిటెడ్, దొరైస్వామి–బ్రాండిక్స్, సతీష్ రెడ్డి– రెడ్డి ల్యాబ్స్, సుచిత్రా ఎల్లా– భారత్ బయోటెక్, జయకృష్ణ– అమర్ రాజా, శ్రీనివాసరావు– బీఎస్సార్, పూజా యాదవ్– హీరో మోటార్స్ కార్పొరేషన్, విక్రమ్ నారాయణరావు– లాయడ్ హెల్త్ కేర్, ఇంద్రకుమార్– అవంతి ఫీడ్స్, శివప్రసాద్– హెచ్సీఎల్, గురు– సెల్‌కాన్ మొబైల్స్, మాధవ్– రిలయన్స్, పీవీ వెంకటరమణ రాజు– రామ్ కో, ఎం. శ్రీనివాసరావు– జెమిని ఎడిబుల్స్ సంస్థలనుంచి విందు సమావేశానికి హాజరయ్యారు.

# నాణ్యమైన విద్యకు ప్రభుత్వ స్కూల్స్ కేంద్రం కావాలి

- అద్భుత ఫలితాలతో ఆదర్శంగా నిలిచిన పెనమలూరు పాఠశాల
- ప్రభుత్వ స్కూల్ నుంచే ఐఐఐటీ స్థాయికి!
- గ్రాడ్యుయేషన్ డే జరిపిన తొలి ప్రభుత్వ పాఠశాల
- ఇన్నోవేషన్‌కు కేంద్రంగా మారిన పాఠశాల
- లీప్ మోడల్‌తో ప్రభుత్వ విద్యలో మార్పు ఆరంభం
- తల్లిదండ్రుల్లో నమ్మకం కలిగించడమే మిషన్
- చదువుతో పాటు చైతన్యం అందించిన టీచర్
- అడ్మిషన్ కోసం క్యూ.. ప్రభుత్వ విద్యకు ఇది శుభసూచకం!
- షైనింగ్ టీచర్‌గా దుర్గాభవానికి ఘన సత్కారం
- అద్భుత పనితీరుతో ఆదర్శంగా నిలిచారని ప్రశంసించిన మంత్రి





**ఉండవల్లి, జూలై 18(ఎల్లో సింగం)ః**

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యత పెంచి తద్వారా ప్రవేశాలు పెంచడమే తమ లక్ష్యమని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. తన నిబద్ధతతో కృష్ణా జిల్లా పెనమలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అద్భుత ఫలితాలు సాధించిన ప్రధానోపాధ్యాయురాలు యలమంచిలి దుర్గా భవానిని 'షైనింగ్ టీచర్' పేరుతో ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్ శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మా లక్ష్యం ఒక్కటే, వచ్చే నాలుగేళ్లలో ప్రైవేటు స్కూల్స్ అడ్మిషన్లు తగ్గాలి. ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెరగాలి. ప్రభుత్వ పాఠశాలల ముందు అడ్మిషన్స్ క్లోజ్డ్ అని బోర్డులు ఉండాలనేదే మా లక్ష్యం. అప్పుడే ప్రభుత్వ పాఠశాలల్లో మంచి విద్య అందిస్తారని తల్లిదండ్రులు నమ్ముతారు. అప్పుడే మనం నిజంగా సాధించినవారమవుతాం. ఇందుకోసం చిత్తశుద్ధితో పనిచేస్తామన్నారు.

## విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దుర్గా భవాని కృషి

కృష్ణా జిల్లా పెనమలూరు జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలిగా గత ఐదేళ్లు పనిచేసిన యలమంచిలి దుర్గాభవాని వృత్తి పట్ల నిబద్ధత చూపి విద్యార్థులను సమున్నతంగా తీర్చిదిద్దారు. 2025 ఏడాది పదో తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో 54 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారు. ఏడుగురు విద్యార్థులు ప్రతిష్టాత్మక ఐఐఐటీల్లో ప్రవేశాలు పొందారు. వరుసగా మూడేళ్ల పాటు పదుల సంఖ్యలో విద్యార్థులు ఎన్ఎమ్ఎమ్ స్కాలర్ షిప్ సాధించారు. రాష్ట్రంలో మొదటిసారిగా ప్రభుత్వ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే ఈవెంట్ నిర్వహించారు. పీఎంశ్రీ యోజన పథకం కింద పాఠశాల ఎంపికైంది. కమ్యునిటీ మొబిలైజేషన్ ద్వారా వాల్ ఆర్ట్స్, డ్యాన్స్, మ్యూజిక్ క్లాస్ లు, కంప్యూటర్ శిక్షణ అందించారు. ఆమె ఆధ్వర్యంలో పాఠశాల వినూత్న ఆవిష్కరణలకు కేంద్రంగా నిలిచింది. అటల్ టింకరింగ్ ల్యాబ్ ద్వారా విద్యార్థులు తాము నిత్యజీవితంలో ఎదుర్కొంటున్న సమస్యలకు వారే వినూత్న పరిష్కారాలు కనుగొంటారు. తడిచిన ధాన్యం ఆరబోసే యంత్రంతో పాటు ఐరెన్ బాక్స్ హీట్ కంట్రోల్ ఇన్ క్లైన్, పాఠశాలలో చెత్తను శుభ్రం చేసేందుకు పాతవస్తువుల నుంచి బ్లోయర్ తయారీ, ఆల్కహాల్ సెన్సింగ్ హెల్మెట్ వంటి నవీణ ఆవిష్కరణలను విద్యార్థులు రూపొందించారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సలహాలు సూచనలు స్వీకరించిన మంత్రి లోకేష్

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రధానోపాధ్యాయురాలు దుర్గా భవాని నుంచి విద్య, ఐటీ శాఖల మంత్రి ఈ సందర్భంగా సలహాలు, సూచనలు స్వీకరించారు. అద్భుతమైన పనితీరుతో ఉపాధ్యాయులందరికీ ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు. క్షేత్రస్థాయిలో వాస్తవాలు తెలుసుకునేందుకే ఉపాధ్యాయులను నేరుగా కలవాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. మొదటి ఏడాదిలో సంస్కరణలు చేపట్టామని, అవి అమలయ్యే తీరు క్షేత్రస్థాయిలో పనిచేసే ఉపాధ్యాయులకే తెలుస్తుందన్నారు. ప్రతి విద్యార్థి ముఖ్యమేనని, వచ్చే నాలుగేళ్లు విద్యార్థుల అభ్యసన ఫలితాలపై దృష్టిసారిస్తామన్నారు. ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ (లీప్) ద్వారా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తామని, ఇందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకారం కావాలని తెలిపారు.

# 10 లక్షల కోట్ల అప్పులు.. 85 లక్షల టన్నుల చెత్త మిగిల్చిపోయారు

- రాష్ట్రంలో ఇక డంపింగ్ యార్డులు కనిపించవు
- మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ
- విదేశీ తరహాలో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లను తీసుకొస్తున్నాం.. ఎమ్మెల్యే దగ్గుపాటి
- బయో మైనింగ్ పేరుతో గత ప్రభుత్వంలో అవినీతికి పాల్పడ్డారన్న ఎమ్మెల్యే
- డంపింగ్ యార్డ్ లో బయో మైనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి నారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం జూలై 18/(ఎల్లో సింగం)

గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం ప్రజలకు ఎలాంటి మంచి చేయకుండా 10 లక్షల కోట్లు అప్పు.. 85 లక్షల టన్నుల చెత్తను మిగిల్చిపోయారని మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ అన్నారు. అనంతపురం డంపింగ్ యార్డ్ లో ఇవాళ బయో మైనింగ్ ప్రక్రియను ఆయన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తో కలిసి ప్రారంభించారు. 7 డివిజన్లలో కోటి 70 లక్షలతో డ్రైనేజీలు, రోడ్ల నిర్మాణాలు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, మున్సిపల్ కమిషనర్ బాలస్వామి, అహుడా చైర్మన్ టీసీ వరుణ్ తో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ విదేశీ తరహాలో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లను తీసుకొస్తున్నామన్నారు. నగరంలో 7 డివిజన్లకు సంబంధించిన డ్రైనేజీ, సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశామన్నారు. వైసిపి నాయకులు 3.30 లక్షల టన్నుల చెత్త తరలిస్తామని అవినీతికి పాల్పడ్డారని, 30 ఏళ్ల సమస్యకు పరిష్కారం చూపించబోతున్నామన్నారు. 12.27 కోట్ల రూపాయలతో 1.68 లక్షల టన్నుల చెత్తను క్లియర్ చేస్తున్నామని, అక్టోబర్ 2 నాటికి డంపింగ్ యార్డులో చెత్త కనిపించదన్నారు. ఈ సందర్భంగా స్పెషల్ గ్రాంట్ ఫండ్స్ ను విడుదల చేయాలని మంత్రి నారాయణకు విజ్ఞప్తి చేశారు. గతంలో 30 కోట్లు విడుదల చేయగా 4కోట్ల రూపాయల పనులు మాత్రమే చేశారని, మిగిలిన 26 కోట్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి చేశారు. వెనుకబడిన అనంతపురం జిల్లాపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని కోరారు. మున్సిపల్ శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో పట్టణ ప్రాంతాల్లో ఉన్న డంపింగ్ యార్డ్ ల్లో 85 లక్షల టన్నుల చెత్త ఉందని దీనిని అక్టోబర్ రెండు నాటికి పూర్తిగా క్లియర్ చేస్తామని చెప్పారు. ఇప్పటికే 35 లక్షల టన్నుల చెత్తను తీసివేశామన్నారు. రెండేళ్లలో ఇంటింటికి మంచినీటి కొళాయి కనెక్షన్ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. వైసిపి నిర్వాకం వల్ల గతంలో అమృత్ స్కీమ్ వంటి వాటిని వినియోగించుకోలేదన్నారు. అనంతపురము జిల్లా తీసుకుంటే జిగ్మా అనే కంపెనీ ముందుకు వచ్చిందని, వాళ్లు రోజుకు 6000 టన్నుల లెగసి క్లియర్ చేస్తున్నారు. అనంతపురం డంపింగ్ యార్డ్ లో 1.65 లక్షల టన్నుల చెత్త మిగిలిపోయింది.. రోజుకు 4 నుంచి 6 వేల టన్నుల చొప్పున చెత్తను తొలగిస్తామన్నారు. వాటిని ప్రత్యక్షంగా పరిశీలించాలని జిల్లాల పర్యటనలో భాగంగా అనంతపురం జిల్లాకు రావడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో 12.3 ఎకరాల డంపింగ్ యార్డ్ ను మంచి పార్కుగా





ఏర్పాటు చేస్తామన్నారు. అమృత పథకం కింద 8,500 కోట్లతో ప్రతి ఇంటికి ట్యాప్ కనెక్షన్ ఏర్పాటు చేస్తున్నామని, రాబోయే రెండు సంవత్సరాలు ప్రతి ఇంటికి ట్యాప్ కనెక్షన్ ఇచ్చే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి పని చేస్తున్నారన్నారు. అనంతపురం నగరంతో పాటు తాడిపత్రి, గుంతకల్లు, రాయదుర్గం, గుత్తి, కళ్యాణదుర్గం మున్సిపాలిటీలలో ప్రతి ఇంటికి ట్యాప్ కనెక్షన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎన్నికల హామీలు వందకు వంద శాతం అమలు చేస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

## పాల్వంచ డివిజనల్ కార్యాలయంలో ఏసీబీ ఆకస్మిక తనిఖీలు



కొత్తగూడెం జూలై 18 (ఎల్లో సింగం ప్రతినిధి

పలు అవినీతి ఆరోపణల నేపథ్యంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పాల్వంచ డివిజన్ కార్యాలయంలో ఏసీబీ డీఎస్పీ కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పాల్వంచ డివిజన్ కార్యాలయంలో ఏసీబీ డీఎస్పీ వై.రమేష్ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు,ఉద్యోగులను విచారిస్తున్న డి.ఎస్.పి వై.రమేష్రికార్డులు పరిశీలిస్తున్న ఏసీబీ

## అభయ భవిత ఫౌండేషన్ గుడిపల్లి కేజీబీవీ వసతి గృహం నందు అవగాహన కార్యక్రమం

గుడిపల్లి: జూలై 18/(ఎల్లో సింగం)

అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుడుపల్లి కే జి బి వి స్కూల్ మరియు కాలేజీ నందు ఈరోజు ఆడపిల్లల రక్షణ, జీవిత నైపుణ్యాల పైన అవగాహనా కార్యక్రమం జరిగింది, కార్యక్రమం లో ఆడపిల్లలు అప్రమత్తంగా ఎలా ఉండాలి,భద్రత కోసం ఉపయోగించవలసిన సామాగ్రి, అనుచిత స్పర్శ ను వ్యతిరేకించడం లాంటి దశ సూత్రలను అభయ భవిత అనే నినాదం తో కోఆర్డినేటర్ టి వి రమణ వివరించారు గుడిపల్లి కేజీబీవీ వసతి గృహం నందు 270 విద్యార్థులకు రాబోయే కవిత ఫౌండేషన్ ఆడపిల్లల రక్షణ10 సూత్రాలుపై హాస్టల్ పి మాధవి మేడం ప్రిన్సిపల్ సహకారంతోపిల్లలలో మంచి చైతన్యం కలిగిందని ప్రిన్సిపాల్, పి. మాధవి మరియు పార్టిసిపేటెడ్ షాలిని, శైలజ, సత్యవతి, స్వాతి, జయభాదూరి సిబ్బంది వ్యక్తపరిచారు.కుప్పం ప్రజా సేవా ఫౌండేషన్ చైర్మన్ మరియు ఎన్ హెచ్ ఆర్ ఆడపిల్లల రక్షణ10 సూత్రాలుపై హాస్టల్ పి మాధవి మేడం ప్రిన్సిపల్ సహకారంతోపిల్లలలో మంచి చైతన్యం కలిగిందని ప్రిన్సిపాల్, పి. మాధవి మరియు పార్టిసిపేటెడ్ షాలిని, శైలజ, సత్యవతి, స్వాతి, జయభాదూరి సిబ్బంది వ్యక్తపరిచారు.కుప్పం ప్రజా సేవా ఫౌండేషన్ చైర్మన్ మరియు ఎన్ హెచ్ ఆర్ సి నియోజకవర్గ చైర్మన్ యం. శివాజీ స్థానిక సహకారం తో నిర్వహించడం జరిగింది.





## విజయనగరం 8వ, 9వ , 24వ, 25వ 26వ డివిజన్ల లలో “సుపరిపాలనలో తొలి అడుగు”

విజయనగరం ఎల్లో సింగం న్యూస్

“సుపరిపాలనలో తొలి అడుగు” కార్యక్రమంలో భాగంగా ఈరోజు 8వ, 9వ , 24వ, 25వ మరియు 26వ డివిజన్ల కు సంబంధించి గౌరవ శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు , ముఖ్య అతిధి రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ కొండపల్లి శ్రీనివాస్ , నియోజకవర్గ పార్టీ పరిశీలకులు వీరేష్ చంద్రదేవ్ గారు కోట జంక్షన్ బహిరంగ సమావేశం నిర్వహించడం జరిగింది. ముందుగా 26 వ డివిజన్ లో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. తరువాత కోట జంక్షన్ లో గల స్వర్గీయ ఎన్టీఆర్ గారి విగ్రహానికి పూలమాల వేసి



నివాళులు అర్పించారు. అనంతరం గత ఏడాది



కాలంలో విజయనగరం నియోజకవర్గం పరిధిలో



చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ రూపొందించిన వీడియోను ప్రదర్శించి విడుదల చేయడం జరిగింది.

# చీరాల క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే శ్రీ మద్దులూరి మాలకొండయ్య

చీరాల

చీరాల క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించిన చీరాల నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ మద్దులూరి మాలకొండయ్య గారు. ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను స్వయంగా విని వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేసేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు చీరాల నియోజకవర్గంలోని ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ మద్దులూరి మాలకొండయ్య గారు అన్నారు. ప్రజా దర్బార్ ద్వారా ప్రతి ఒక్కరి సమస్యను పరిష్కరించే దిశగా పని చేస్తామన్నారు. బాధితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులు పని చేయాలని సూచించిన ఎమ్మెల్యే శ్రీ మద్దులూరి మాలకొండయ్య గారు. చీరాల నియోజకవర్గ ప్రజల నుండి స్వయంగా ఫిర్యాదులను స్వీకరించారు రానున్న రోజుల్లో చీరాల నియోజకవర్గంలోని అన్నీ గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పని చేస్తామని చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ మద్దులూరి మాలకొండయ్య గారు అన్నారు.సుమారుగా



220అర్జీలు రాగా పెన్షన్ 45 అర్జీలు ఇళ్ల స్థలాలు 165 అర్జీలు ఇతర సమస్యలు 10 అర్జీలు.ఈ కార్యక్రమంలో చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం గారు క్లస్టర్ ఇంచార్జ్ మంగపతి గారు కారంపూడి పద్మిని గారు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నెల్సన్ మండేలా జీవిత చరిత్రను పెన్సిల్ లెడ్ పై రచించిన మహితాను అభినందించిన చీరాల శాసనసభ్యులు శ్రీ మద్దులూరి మాలకొండయ్య బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి

ప్రోత్సాహ బహుమతిగా ఎమ్మెల్యే గారు 10,000 కలెక్టర్ గారు 15000 మహితకు అందజేశారు.ఈరోజు క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే గారిని మహిత కలవగా ఎమ్మెల్యే గారు కలెక్టర్ గారి దగ్గరికి తీసుకొని వెళ్లారు. భవిష్యత్తులో మరిన్ని కళారూపాలు రూపొందించాలని ప్రభుత్వపరంగా తోడు ఉంటుందని హామీ ఇవ్వడం జరిగింది. పెన్సిల్ లెడ్ పై జీవితచరిత్రలు.. నిజంగా ఆ యువతికి హ్యాట్సాఫ్ చెప్పాల్సిందే.ప్రతి వ్యక్తిలోనూ ఏదో ఒక ప్రత్యేకత దాగి ఉంటుంది.. ఆ ప్రత్యేకతను గుర్తించి కాస్తంత ఆలోచనకు సానబెడితే వారిలో దాగి వున్న ప్రతిభను ప్రపంచానికి చాటి చెప్పవచ్చు. బాపట్ల జిల్లాకు చెందిన ఓ యువతి అరుదైన కళతో అందరినీ ఆకట్టుకుంటోందిబియ్యం గింజలు, అగ్గిపుల్లలపై తయారుచేసిన సూక్ష్మ కళాఖండాలను ఇప్పటివరకు మనం చూశాం.. అయితే ఇప్పుడు అదే తరహాలో ఓ యువతి పెన్సిల్ చివర ఉండే కార్బన్ లెడ్లపై పలువురు జీవిత చరిత్రలు రాసి అందరి మన్ననలు పొందుతుంది.




# సుపరిపాలన తొలిఏడది..

విజయనగరం :జులై 18::ఎల్లో సింగం న్యూస్

ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయిన సందర్భంగా ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలన తొలిఏడాది కార్యక్రమం స్థానిక 46వ డివిజన్ లో అద్భుతంగా జరుగుతుంది. స్థానిక సీనియర్ నాయకుడు, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు శ్రీ మాతా బుజ్జి గారు మాట్లాడుతూ సుపరిపాలన తొలిఏడది కార్యక్రమం లో ప్రజలు నుంచి వస్తున్న స్పందన అద్భుతంగా ఉందని, కూటమి ప్రభుత్వం పై ప్రజలకు ఇంకా నమ్మకం పెరిగింది అని చెప్పారు. ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి చేస్తూ చంద్రబాబు నాయుడు గారు రాష్ట్రానికి ఎంతో మేలు చేస్తున్నారు అని, 2047 కి స్వర్ణాంధ్ర ప్రదేశ్ ఖాయమని ప్రజలు అంటున్నారు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.




# రసాయన శాస్త్రంలో గురుబిల్లి చంద్రశేఖర్ కి డాక్టరేట్...

సీతంపేట జూలై 18(ఎల్లోసింగం)

పాలకొండ మండలం లుంబూరు గ్రామానికిచెందిన గురుబిల్లి చంద్రశేఖర్ కి విశాఖపట్నంలోగల గీతం యూనివర్సిటీ రసాయన శాస్త్రంలోడాక్టరేట్ ప్రధానం చేసింది. ద్రవ స్పటికాలుయొక్క సంశ్లేషణ యూ. వి, ఎఫ్. టి.ఐ. ఆర్.వర్ణపట మాపిని, పోలరైజింగ్ ఆప్టికల్ మైక్రోస్కోప్మరియు కొన్ని కాంపిటేషనల్ విధానములునుఉపయోగించి ద్రవ స్పటికాల నిర్ధారణ,ద్రవస్పటికముల యొక్క అనువర్తనములు పైచేసిన పరిశోధనలకు గాను గీతం యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానంచేశారు.ఈపరిశోధననిత్యజీవితంలో మనం ఉపయోగించే ఎల్ సి డి,ఎల్ఎస్ఈడి, బయో సెన్సార్లు, ఫోటో ఎలక్ట్రానిక్స్,కాస్మోటిక్స్ తయారీ మరియు ఫార్మా రంగాల్లోఎంతగానో ఉపయోగపడుతుందని చంద్రశేఖర్ తెలిపారు. చంద్రశేఖర్ విజయనగరంలో గలమహారాజా అటానమస్ కళాశాలలో రసాయనశాస్త్రంలో సహాయ ఆచార్యులుగా గత 17సంవత్సరాల నుండి పనిచేస్తున్నారు. ఒకపల్లెటూరు నుండి డాక్టరేట్ అందుకున్నమొట్టమొదటి వ్యక్తి చంద్రశేఖర్ అని, అతను ఈఅత్యున్నత డిగ్రీ పొందడం తమ గ్రామానికే కాకఈ జిల్లాకు ఎంతో గర్వకారణం అని లుంబూరుగ్రామ సర్పంచ్ తిర్లింగి ఉపేంద్ర కుమార్ చెప్పారు. డాక్టర్ చంద్రశేఖర్ నుగ్రామస్తులుఅభినందించారు.



# టీడీపీకి గుడ్‌బై చెప్పిన అశోక్ గజపతిరాజు గవర్నర్ పదవికి సన్మానంగా రాజీనామా



విజయనగరం, జులై 18(ఎల్లో సింగం)

43 ఏళ్ల రాజకీయ ప్రయాణానికి ముగింపు పలికిన సీనియర్ నేత.. గోవా గవర్నర్ బాధ్యతల కోసం రాజకీయ విరమణ. తెలుగుదేశం పార్టీకి సీనియర్ నేత అశోక్ గజపతిరాజు రాజీనామా చేశారు. గత నాలుగు దశాబ్దాలకు పైగా టీడీపీతో ఆయనకు ఉన్న బంధం ముగిసింది. పార్టీ అధ్యక్షుడు చంద్రబాబుకు లేఖ రాసి తన రాజీనామాను సమర్పించారు. సాధారణంగా పార్టీ మారే సమయంలో అసంతృప్తి కారణంగా నేతలు వెనక్కి తగ్గుతారు. కానీ అశోక్ గజపతిరాజు పరిస్థితి మాత్రం భిన్నంగా ఉంది. ఆయన గోవా గవర్నర్‌గా నియమితులవుతున్న నేపథ్యంలో, గవర్నర్ పదవి రాజకీయాలకు అతీతమైనదన్న విలువను గౌరవిస్తూ తన పార్టీ పదవికి రాజీనామా చేశారు. ఇదివరకు విద్యాసాగర్ రావు, తమిళిసై సౌందరరాజన్ వంటి నాయకులు కూడా ఇదే సంప్రదాయాన్ని అనుసరించిన సంగతి తెలిసిందే. విజయనగరం జిల్లా రాజకీయాల్లో ముఖ్య నాయకుడిగా పేరుగాంచిన ఆయన ఇకపై ఆ భాగాన్ని పూర్తిగా వదిలేసే అవకాశముంది. ప్రస్తుతం ఆయన కుమార్తె అదితి గజపతిరాజు విజయనగరం ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు.

# గోవా రాష్ట్ర గవర్నర్ గా నియమితులైన శ్రీ పూసపాటి అశోక్ గజపతి రాజు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుగుదేశం యువ నాయకుడు రఘువర్మ



విజయనగరంజులై18::ఎల్లోసింగంన్యూస్

రఘువర్మ మాట్లాడుతూ విలువలతో కూడిన రాజకీయాలకు, మచ్చలేని ప్రజా సేవకు మారుపేరుగా నిలిచిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి శ్రీ పూసపాటి అశోక్ గజపతిరాజు గోవా గవర్నర్ గా నియమితులు కావడం సంతోషకరం , విజయనగరం రాజవంశీయుల వంశపారంపర్య రాజకీయ నాయకులు. తెలుగుదేశం పార్టీకి పదులకొద్దీ సంవత్సరాల సేవలందించిన ఆయన, కేంద్ర పౌర విమానయాన మంత్రిగా 2014 నుండి 2018 వరకు పనిచేశారని, విమానయాన రంగ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన అశోక్ గజపతి రాజు అని రఘువర్మ అన్నారు

# శంబం గ్రామానికి బస్సు నడపాలని డిపో మేనేజర్ కు వినతి



సీతంపేట జూలై 18(ఎల్లో సింగం)

పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గం పరిధిలోని సీతంపేట మండలం శంబం కుసిమి గ్రామాల ప్రజలు, విద్యార్థులు బస్సు సౌకర్యం లేక నానా ఇబ్బందులు పడుతున్నారని, ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అదేశాలు మేరకు పాలకొండ నుండి శంబం గ్రామానికి బస్సు నడపాలని పాలకొండ ఆర్ టి సి డిపో మేనేజర్ పి వెంకటేశ్వరరావు కు సీతంపేట మండల టిడిపి ఎపి ట్రైబల్ అడ్వ వైజర్ కమిటీ మెంబర్ సవర మాలయ్య నిమ్మక నాగేశ్వరరావు వినతిపత్రంఅందజేశారు.ఈకార్యక్రమంలో ఆర్ టి సిబ్బంది వి రాజేష్ పాల్గొన్నారు.

# నిడదవోలు సమగ్రాభివృద్ధికి కృషి

## రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్

**-రూ. 147.40 లక్షల అంచనా వ్యయంతో నిడదవోలు మున్సిపాలిటీలోని 9, 10 వార్డుల పరిధిలో సీసీ రోడ్డు, డ్రైన్ పనులకు మంత్రి కందుల దుర్గేష్ శంకుస్థాపన**

**-15వ ఆర్థిక సంఘం నిధులు రూ.99.50 లక్షలు, రుడా నిధులు రూ.47.90 లక్షలతో నిర్మాణ పనులు ప్రారంభం**

**-త్వరితగతిన పనులు పూర్తి చేస్తామని మంత్రి దుర్గేష్ హామీ**

**-గడిచిన ఐదేళ్ల కాలంలో నిడదవోలు పట్టణ అభివృద్ధి విషయంలో నిర్లక్ష్యం వహించిన వైసీపీ**

**-అతి త్వరలోనే మరో రూ.2 కోట్లతో పట్టణాభివృద్ధి శాఖ నుండి నిధులు మంజూరు.. రుడా, ఇతరత్రా మరో రూ. 1 కోటి నిధులు మంజూరు అయ్యే అవకాశం**

**-త్వరలోనే నిడదవోలులో 100 పడకల ఆస్పత్రి, స్టేడియం ఏర్పాటు.. మాల్లుడి చెరువు అభివృద్ధి, దాని చుట్టూ వాకింగ్ ట్రాక్ నిర్మాణం.. పట్టణంలో సుందరీకరణకు పెద్దపీట వేస్తామన్న మంత్రి కందుల దుర్గేష్**



నిడదవోలు, ఎల్లో సింగం

నిడదవోలు పట్టణాభ్రిద్ధి కోసం అన్నిచోట్ల నుండి నిధులు సమీకరించి సమగ్రాభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు కందుల దుర్గేష్ అన్నారు. రూ. 147.40 లక్షల అంచనా వ్యయంతో నిడదవోలు మున్సిపాలిటీలోని 9, 10 వార్డుల పరిధిలో ఆర్టీసీ బస్టాండ్ జంక్షన్ నుండి వయా రామదాసు స్ట్రీట్ మీదుగా వీక్లీ మార్కెట్ జంక్షన్ వరకు నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్డు మరియు సీసీ డ్రైన్ పనులకు మంత్రి కందుల దుర్గేష్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.99.50 లక్షలు, రుడా నిధులు రూ.47.90 లక్షలు వెచ్చించి చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేస్తామని మంత్రి దుర్గేష్ అన్నారు. ఇవే కాకుండా మరో రూ.40 లక్షల నిధులు తీసుకువచ్చి మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. మొత్తంగా త్వరలో రూ.1 కోటితో మరిన్ని పనులు చేపడతామన్నారు. అంతేగాక నిడదవోలుపట్టణానికి పురపాలక, పట్టణా భివృద్ధి శాఖా మాత్యులు నారాయణ కోటి రూపాయలు మంజూరు చేస్తే, ఆ నిధులు సరిపోవని రూ.3 కోట్లు కేటాయిం చాలని కోరానన్నారు.ఆయన మౌఖికంగా ఆదేశాలు జారీ చేశారని త్వరలోనే రూ.2 కోట్ల నిధులు నిడదవోలు పట్టణాభివృద్ధికి వస్తాయన్నారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ తాము ఏం చేస్తున్నాం, ఏం చేయబోతున్నాం అనే విషయాలను ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నామన్నారు. ఇదొక మంచి కార్యక్రమమని పేర్కొన్నారు. ఇప్పటికే రుడా రూ.1 కోటి రూపాయలు నిధులు అందించిందని, ప్రస్తుతం మరో రూ.47.90 లక్షలు కేటాయించడం ద్వారా నూతనంగా రోడ్డు, డ్రైన్ నిర్మాణం చేపడుతున్నామన్నారు. నిడదవోలు చాలా చిన్న పట్టణమైనప్పటికీ గతంలో చాలా వైభవంగా వెలుగొందిన పట్టణమని మంత్రి గుర్తుచేశారు. గడిచిన ఐదేళ్ల కాలంలో నిడదవోలు పట్టణ అభివృద్ధి విషయంలో నిర్లక్ష్యం వహించారని విమర్శించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో రాష్ట్రంతో పాటు నిడదవోలులో అద్భుతమైన అభివృద్ధి జరుగుతోందన్నారు.గతంలో ఎలాంటి అడ్మినిస్ట్రేషన్, ఆర్థిక అనుమతులు లేకుండా నిడదవోలు పట్టణంలో 100 పడకల ఆస్పత్రి చేపడుతామని కల్లబొల్లి కబుర్లు చెప్పి కొబ్బరికాయలు కొట్టారని నేటికీ అది కార్యరూపం దాల్చలేదని మంత్రి దుర్గేష్ అన్నారు. 100 పడకల ఆస్పత్రి నిర్మించాలంటే బిల్డింగ్ నిర్మాణం, ప్రధాన వైద్య సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది, స్టాఫ్ కు జీతాలు తదితర అన్ని అనుమతులు అవసరమవుతాయి.. ఆ అనుమతుల కోసం తాను సీఎం చంద్రబాబునాయుడు, వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, హెల్త్ సెక్రటరీ కృష్ణబాబులతో మాట్లాడానన్నారు. త్వరలోనే పూర్తిస్థాయిలో ఆర్థికపరమైన అనుమతులు ఇస్తామని సీఎం చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. నిరాంటకంగా పనులు సాగేలా త్వరలోనే నిడదవోలులో 100 పడకల ఆస్పత్రిని నిర్మించే కార్యక్రమం చేపడతామన్నారు.నిడదవోలు పట్టణంలో సరైన స్టేడియం లేదని, వాకింగ్ ట్రాక్ లేదని పలువురు తన దృష్టికి తీసుకువచ్చారని మంత్రి దుర్గేష్ తెలిపారు. గతంలో ఇవి నిర్మిస్తామని పైపైన మాటలు చెప్పారే తప్ప వాటికి సంబంధించిన సరైన పత్రాలేవీ లేవన్నారు. త్వరలోనే ప్రతి నియోజకవర్గానికి స్టేడియం అనే కార్యక్రమంలో భాగంగా నిడదవోలులో స్టేడియం ఏర్పాటు చేస్తామన్నారు. అదే విధంగా మాల్లుడి చెరువును అభివృద్ధి చేసి దాని చుట్టూ వాకింగ్ ట్రాక్ నిర్మిస్తామన్నారు. పట్టణంలో సుందరీకరణకు పెద్దపీట వేస్తామన్నారు. బస్టాండ్ ఆధునికీకరిస్తామన్నారు.విశాఖపట్నం, హైదరాబాద్ కు మరో సర్వీసు అవసరమని పట్టణ ప్రజలు కోరిన వెంటనే విశాఖపట్నానికి రెండో సర్వీసు ఏర్పాటు చేశామన్నారు. డిపోలో పాత బస్సులు ఉంటే నూతన డిపోలో పాత బస్సులు ఉంటే నూతన బస్సులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. త్వరలోనే హైదరాబాద్ కు లగ్జరీ బస్సు సర్వీస్ ను ఏర్పాటు చేయనున్నామన్నారు.తాను ఎమ్మెల్యేగా, మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం నియోజకవర్గ ప్రజలు తమ సమస్య ఏదైనా తన వాట్సాప్ కు సందేశం పంపిస్తే క్షణాల్లో సంబంధిత అధికారికి సమస్య పంపించి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నానని మంత్రి దుర్గేష్ గుర్తుచేశారు. ఈ సందర్భంగా సంవత్సరకాలంగా నిడదవోలులో అభివృద్ధి కనిపించడం లేదని విమర్శలు చేసిన వ్యక్తులెవరైతే నిడదవోలులో అభివృద్ధి కనిపించడం లేదని విమర్శలు చేసిన వ్యక్తులెవరైతే ఉన్నారో వారు వీలైనంత త్వరగా కళ్లడాక్టర్ కు చూపించుకోవాలని సలహా ఇచ్చారు. ప్రజల్లో తిరిగితే ప్రజలు ఏం అనుకుంటున్నారో తెలుస్తుందని విమర్శలు చేసిన వారికి తెలిపారు. వినబడకపోతే ఈఎన్ టీ స్పెషలిస్ట్ కు చూపించుకోవాలని చురకలంటించారు. కార్యక్రమం అనంతరం మెప్మా ఉద్యోగులకు నాలుగు నెలలుగా జీతాలు లేవని మంత్రి దుర్గేష్ ను అభ్యర్థించగా వెంటనే స్పందించి సంబంధిత శాఖాధికారులతో మాట్లాడి రెండు మూడు రోజుల్లో జీతాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంతేగాక తహసిల్దార్ కార్యాలయం వేరే చోటుకి తరలివెళ్తుందన్న అపోహలకు చెక్ పెడుతూ నిడదవోలు పట్టణంలోనే అంతేగాక తహసిల్దార్ కార్యాలయం వేరే చోటుకి తరలివెళ్తుందన్న అపోహలకు చెక్ పెడుతూ నిడదవోలు పట్టణంలోనే ఎమ్మార్వో కార్యాలయం ఉంచాలని ఆర్డీవోకు సూచించారు. ఈ అంశాన్ని తన దృష్టికి తీసుకువచ్చిన జనసేన పట్టణ పార్టీ అధ్యక్షులను అభినందించారు.కార్యక్రమంలో రుడా ఛైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి, నిడదవోలు మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, వైస్ ఛైర్మన్ షేక్ వజీరుద్దీన్, పురపాలక సంఘం కౌన్సిలర్లు, జాయింట్ కలెక్టర్ చిన రాముడు, మున్సిపల్ కమిషనర్ టీఎల్ పీఎస్ఎస్ కృష్ణవేణి, ఆర్డీవో రాణి సుస్మిత, ఇతర అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆహార నాణ్యతపై అవగాహన తనిఖీలపై ప్రత్యేక దృష్టి- మంత్రి నాదెండ్ల

## -మార్కెట్ ధరల పర్యవేక్షణపై మంత్రుల బృంద సమావేశం



అమరావతి, ఎల్లో సింగం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో మార్కెట్ ధరల పర్యవేక్షణపై మంత్రుల బృందంసమావేశం జూలై 18న జరిగింది. ఈ సమావేశానికి పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షత వహించగా, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, ప్రజలకు తక్కువ ధరలకు నాణ్యమైన నిత్యావసర వస్తువులు అందుబాటులో ఉండేలా కూటమి ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలపై రోజువారీ సమీక్ష, ఎప్పటికప్పుడు నియంత్రణ చర్యలు. ద్రవ్యోల్బణ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నిర్ణయం.లివరిపై మార్కెట్ రుసుమును 2% నుండి 1%లికి తగ్గించే ప్రతిపాదనపై చర్చ. టమాటా ఉత్పత్తి పై బెరిజ వేసుకుంటూ ధరలను నియంత్రణకు చర్యలు. ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించేందుకు ఫుడ్ సేఫ్టీ విభాగాన్ని బలోపేతం చేయాలని నిర్ణయం. సిబ్బంది కొరత నివారించేందుకు ఇతర శాఖల నుంచి అర్హులైన ఉద్యోగులను శిక్షణతో నియమించాలన్న సూచన.తూనికలు కొలతల శాఖ %డ% ఫుడ్ సేఫ్టీ విభాగం సంయుక్తంగా విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి ప్రాంతాల్లో ఆహార నాణ్యతపై అవగాహన కార్యక్రమాలు, తనిఖీలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు అవగాహన కల్పించి, సన్న రకం ధాన్యం సాగు చేయించేందుకు వ్యవసాయ శాఖ అవగాహన కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ, వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పర్యవేక్షన

రేణిగుంట,ఎల్లో సింగం



ఆం.ప్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జూలై 19 వ తేదీన తిరుపతి లో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో తిరుపతిలో పర్యటించనున్నారని పర్యటన ఏర్పాట్లను కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ముఖ్యమంత్రి తిరుపతి జిల్లా పర్యటనలో భాగంగా తూకివాకు వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ , అలిపిరి, పోలీస్ పెరేడ్ గ్రౌండ్ ప్రదేశాలలో పర్యటన భద్రత ఏర్పాట్లపై ముఖ్యమంత్రి కార్యక్రమాల కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్,పోలీస్ పెరేడ్ గ్రౌండ్ ప్రదేశాలలో పర్యటన భద్రత ఏర్పాట్లపై ముఖ్యమంత్రి కార్యక్రమాల కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, ఎస్పీ హర్షవర్ధన్ రాజు, మున్సిపల్ కమిషనర్ మౌర్య తో కలిసి పర్యవేక్షిస్తున్న జిల్లా కలెక్టర్.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఈ నెల జూలై 19 న ఉదయం రేణిగుంట విమానాశ్రయం చేరుకుని అక్కడి తిరుపతి లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్ననున్నారని, భద్రత ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు ఉండకూడదని కట్టుదిట్టంగా ఉండాలని తెలిపారు. విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు.

# అనంతపురం నగరాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నాం

- సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, ఎమ్మెల్యేదగ్గుపాటి
- 1వ డివిజన్ ఎర్రనేల కొట్టాలలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం
- ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నగరాభివృద్ధి జరుగుతోందన్న మంత్రి నారాయణ
- ఆర్థికంగా కష్టాలు ఉన్న అభివృద్ధి ఆపలేదన్న

**అనంతపురం ఎల్లో సింగం న్యూస్**

ఎన్నో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ రాష్ట్రంలో ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం అని మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అనంతపురం నగరంలోని ఒకటవ వార్డు ఎర్రనేల కొట్టాల కాలనీలో సూపర్ పాలన తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి నారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్తూ ఏడాది కాలంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వ పనితీరు గురించి ప్రజల స్పందన అడిగి తెలుసుకున్నారు. అనంతపురం నగరాన్ని అన్ని విధాల తీర్చి దిద్దుటకు కృషి చేస్తామని ముఖ్యంగా డ్రైనేజీ పనులు, రోడ్లు మంచినీటి సదుపాయాలు తదితర మౌలిక వసతుల కల్పన ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు ఈ సందర్భంగా మంత్రి నారాయణ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మహిళకు చేయూత, యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడం రాష్ట్రంలోని ప్రాజెక్టుల పునరుద్ధరణ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. పోలవరం, పోర్టులు,అమరావతి, స్టీల్ ప్రాజెక్టు ఫిషింగ్ హార్బర్లు నిర్మాణంతో రాష్ట్ర రూపురేఖలు మారుతాయన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పడానికి మంత్రి లోకేష్ అహర్నిశలు కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి విద్యార్థికి రూ .15000, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు , అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, డీఎస్సీ ద్వారా యువతకు ఉద్యోగ నియామకాలు అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ తదితర కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. మరోవైపు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన మాట ప్రకారం అన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ సహకారాలతో అనంతపురం నగరాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. గత ప్రభుత్వంలో నాయకులు నిర్లక్ష్యం వల్ల అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని ఏడాది కాలంలో ఈ పరిస్థితుల నుంచి కొంత బయటపడుతున్నామని వివరించారు. ఎన్నికలకు





ముందు నగర ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను ఎన్నికలకు ముందు నగర ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తామని అయితే ప్రాధాన్యత వారిగా ఆ పనులు జరుగుతాయని ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పటికే ఏడాది కాలంలోనే నగర ప్రజలకు అభివృద్ధి అంటే ఏంటో చూపించమన్నారు. రానున్న నాలుగేళ్లలో మరింత అభివృద్ధి చూస్తారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు

# మహిళను హత్య చేసి బంగారపు గొలుసును దొంగలించిన కేసును 4 రోజుల వ్యవధిలోనే చేదించిన కృష్ణ జిల్లా కంకిపాడు పోలీసులు

**కంకిపాడు :జులై 18::ఎల్లో సింగం న్యూస్**

కంకిపాడు మండలం, మంతెన గ్రామంలో మహిళను హత్య చేసి బంగారపు గొలుసును దొంగలించిన కేసును 4 రోజుల వ్యవధిలోనే చేదించిన కృష్ణ జిల్లా కంకిపాడు పోలీసులు.. కంకిపాడు సీ ఐ మురళీకృష్ణా, కంకిపాడు ఎస్ ఐ సందీప్, ఉయ్యూరు రూరల్ ఎస్ ఐ సురేష్, కంకిపాడు అదనపు ఎస్ ఐ తాతాచార్యులు ను కృష్ణా జిల్లా ఎస్ పి గారు ప్రత్యేకంగా అభినందించారు... విలేకరుల సమావేశంలో కేసు పూర్వాపరాలు వెల్లడించిన గన్నవరం సబ్ డివిజన్ డి.యస్.పి. శ్రీ.సి.హెచ్. శ్రీనివాసరావు గారు.

**కేసు పూర్వాపరాలు:**

వివరాల్లోనికి వెళితే ఈ నెల 13.07.2025 వ తేదీన ఉదయం 7.00 గం.ల. సమయంలో మంతెన గ్రామంకు చెందిన తిరుమల వెంకట కోటేశ్వర రావు అను వ్యక్తి పొలం పనికి వెళ్ళి తిరిగి మధ్యహన్నం 1.00 గంటకు ఇంటికి రాగ అతని భార్య అయిన తిరుమల స్వర్ణ కుమారి వారి ఇంటిలోని వంట గదిలో వెల్లకిలా పడి ఉండి మెడకు ఫోన్ ఛార్జింగ్ వైర్లు చుట్టబడి, ఎడమ చేతి మణికట్టు కోసి రక్తం మడుగులో చనిపోయి ఉన్నట్లు ఇచ్చిన ఫిర్యాదు పై కంకిపాడు పోలీస్ స్టేషన్ లో %జతీ.చీశీ.177/2025 ఖ/రావఎ 332, 333, 311, 103(1) దీచీూ% క్రింద కేసు నమోదు చేయడమైనది.

**నేరము చేదించిన విధానం:**

కృష్ణ జిల్లా ఎస్పీ . గంగాధర రావు ఐ పి ఎస్ గారి ఆదేశాలపై గన్నవరం సబ్–డివిజన్ డి.యస్.పి. శ్రీ.సి.హెచ్. శ్రీనివాసరావు గారి పర్యవేక్షణ లో, కంకిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ జె.మురళి కృష్ణ గారి ఆధ్వర్యంలో కంకిపాడు %ూ×% సందీప్, ఉయ్యూరు రూరల్ %ూ× ూబతీవంష్ర%, కంకిపాడు అదనపు %ూ×% తాతచార్యులు మూడు టీమ్ ల క్రింద ఏర్పడి టెక్నికల్ మరియు నాన్ టెక్నికల్ అంశాలను ఆధారం చేసుకొని ది.17.07.25 న మధ్యహ్నాం 16.15 గం.లకు రాబడిన విశ్వసనీయ సమాచారం మేరకు కంకిపాడు మండలం, కంకిపాడు గ్రామం, శ్రీ వారి వెంచర్ దగ్గర ఉండగా %జ×% గారు వారి సిబ్బంది సహాయంతో అదుపులోకి తీసుకోవడం జరిగినది.

**నేరము చేసే విధానం (.ఎం ఓ)**

ముద్దాయి కి ఆన్ లైన్ లో రమ్మీ ఆటకు అలవాటు పడి డబ్బులు పోగొట్టుకొని లోన్ %ూ్రూూ% లో అప్పులు ఎక్కువ అయ్యి ఏదోఒకటి చేసి ఎలాగైనా అప్పులు కట్టాలి అని ఈ నెల 3, 4 తేదిలలో మృతురాలి ఇంటిలో టైల్స్ పని చేసే సమయంలో మృతురాలి భర్త ఎ టైం కి బయటకి వెళ్లి వస్తున్నాడో గమనించి ఒక్కరే ఇంటిలో ఒంటరిగా ఉన్నప్పుడు ఆమె దగ్గర ఉన్నబంగారపు వస్తువులు కొట్టేస్తే తన అప్పుల నుండి బయటపడొచ్చు, అవసరమైతే ఆమెను చంపి అయినా సరే బంగారు వస్తువులు తీసుకొని పోవాలని అనుకొని ది 13.07.25 న ముద్దాయి మ్రుతురాలికి ఫోన్ చేసి మిగిలిపోయిన టైల్స్ ముక్కలు కావలి అని అడుగగా మృతురాలు రమ్మని చెప్పగా అతను వెళ్ళి టైల్స్ ముక్కలు తీసుకున్నట్టుగా ఆమె వెనుకగా వెళ్ళి ఆమె మెడను అతని యొక్క కుడి చేతితో గట్టిగ బిగించి అదమగా, ఆమె భయముతో ఒక్కసారిగా కుప్పకూలిపోయి నాపరాయిపై పడిపోయి సృహ కోల్పోగా ఫోన్ ఛార్జింగ్ వైరల తో ఆమె మెడ చుట్టూ రెండు రౌండ్లు చుట్టి ముడివేసి గట్టిగ బిగించి ఆమె బ్రతికి ఉందేమో అనే అనుమానంతో వంటగదిలో ఉన్న కూరగాయలు కోసుకునె చాకుతో ఆమె ఎడమ చేయి మణికట్టు దగ్గర కోసి అంతట ఆమె చనిపోగా, ఆమె మెడలో ఉన్న రెండు పేటల బంగారు నానుతాడు, సెల్ ఫోన్ ని తీసుకోని అక్కడ నుండి పారి సృహ కోల్పోగా ఫోన్ ఛార్జింగ్ వైరల తో ఆమె మెడ చుట్టూ రెండు రౌండ్లు చుట్టి ముడివేసి గట్టిగ బిగించి ఆమె బ్రతికి ఉందేమో అనే అనుమానంతో వంటగదిలో ఉన్న కూరగాయలు కోసుకునె చాకుతో ఆమె ఎడమ చేయి మణికట్టు దగ్గర కోసి అంతట ఆమె చనిపోగా, ఆమె మెడలో ఉన్న రెండు పేటల బంగారు





నానుతాడు, సెల్ ఫోన్ ని తీసుకోని అక్కడ నుండి పారి పోయినాడు, నేరం తన మీద పడకుండ ఉండేందుకు గాను మృతురాలి సెల్ ఫోన్ తీసుకొని వెళ్ళిపోయి %ూ×వీ% ను తీసేసి, %ూ×వీ% లేకుండా ఉన్న ఫోన్ ను రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న బడ్డి షాప్ దగ్గర పడేశాడు, ముద్దాయి స్వంత ఫోన్ ను కూడా తన ఇంట్లో పెట్టి పారిపొయినాడు.

**సీజ్ చేసిన వస్తులు**

1. గోల్డ్ చైన్ 2. మొబైల్3.ఆడప్టార్ 4. బైక్5. కేనిఫ్

ముద్దాయి వివరాలు

1. తిరువిదుల భవాని ప్రసాద్, %ం/శీ% రాంబాబు, వయసు 24 సంవత్సరాలు, కులం పద్మశాలి, మంతెన గ్రామం, కంకిపాడు మండలం, కృష్ణా జిల్లా.ఈ కేసు లో విశేష ప్రతిభ కనపరిచిన కంకిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ జె.మురళి కృష్ణ గారి ఆధ్వర్యంలో పనిచేసిన వారిని శ్రీ కృష్ణ జిల్లా %ూ్ర%. గారు ప్రత్యేకంగా అభినందించి రివార్డులు అందజేయనున్నారు.

# అహుడా పరిధిలో ల్యాండ్ బ్యాంక్ ని గుర్తించాలి

## - రాష్ట్ర మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ

అహుడా పరిధిలో ల్యాండ్ బ్యాంక్ ని గుర్తించాలని రాష్ట్ర మున్సిపల్ పరిపాలన %డ% పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్లోని ఎన్ఐసి భవనంలో నగర పాలక సంస్థ, అహుడా, పబ్లిక్ హెల్త్ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, అహుడా చైర్మన్ టి.సి.వరుణ్ లతో కలిసి మంత్రి డా.పొంగూరు నారాయణ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి డా.పి.నారాయణ మాట్లాడుతూ జిల్లాలోని మున్సిపాలిటీలను మరింత అభివృద్ధి చేయాలన్నారు. అహుడా పరిధిలో అవసరమైన ల్యాండ్ బ్యాంక్ ని ఎక్కువగా గుర్తించాలని ఆదేశించారు. ఎంఐజీ లేఔట్స్ ను అభివృద్ధి చేసి ప్రజలకు ప్లాట్లను కేటాయించాలన్నారు. మంచి భూములను నగరానికి దూరంగా కాకుండా దగ్గర్లో ఉండేవి చూడాలన్నారు. ఆయా లేఔట్స్ లో రోడ్లను, డ్రైనేజీలను నిర్మించాలన్నారు. చిన్న మున్సిపాలిటీలలో అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని, అవసరమైన సహాయ సహకారాలు అందించాలన్నారు. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, కాపు భవన్, బిసి భవన్, ఇండోర్ స్టేడియంలో మరమ్మత్తులు, మున్సిపల్ పార్కులలో నూతన జిమ్ పరికరాలు మరియు ఉన్నవాటికి మరమత్తులు, నగరంలో పెరుగుతున్న జనాభా కోసం సిటీ సర్వీస్ బస్సులు ఏర్పాటు, ప్రభుత్వ ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో ఒక అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాలని కోరారు. అర్బన్ నియోజకవర్గంలోని (133 %వాళీ%) మహిళా సంఘాల పక్కా భవనాలకు అవసరమైన స్థలము కేటాయించాలని కోరారు ఈ సమావేశంలో జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ రామ్మోహన్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఈఈ ఆదినారాయణ, నగరపాలక సంస్థ ఈఈ షాకీర్, టిడ్కో ఈఈ సుధారాణి, తదితరులు పాల్గొన్నారు



# సుపరిపాలన కార్యక్రమంలో అనంతపురం నియోజకవర్గాన్ని మొదటి స్థానంలో నిలుపుదాం

**- పార్టీ నాయకులకు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపు**

**- సుపరిపాలన ఇన్చార్జ్ మంత్రి నారాయణ ఆధ్వర్యంలో పార్టీ సమావేశం**

**-12 రోజులు మాత్రమే గడువు ఉందన్న ఎమ్మెల్యే దగ్గుపాటి**

**- కెఎస్ఎస్ తరహాలోని సుపరిపాలనలో కూడా మనమే ముందుండాలన్న దగ్గుపాటి**

అనంతపురం జూలై18/(ఏలో సింగం)

సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో అనంతపురం అర్బన్ నియోజకవర్గం మొదటి స్థానంలో ఉండే విధంగా పార్టీ నాయకులు కృషి చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. సూపరిపాలన ఇన్చార్జ్ మంత్రి నారాయణ ఆధ్వర్యంలో నగరంలోని ఆర్.అండ్.బి అతిథి గృహంలో పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని టిడిపి ముఖ్య నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, రాష్ట్ర కమిటీ, జిల్లా నగర కమిటీలు, క్లస్టర్ ఇన్చార్జిలు, మహిళా నాయకులు పాల్గొన్నారు. అర్బన్ నియోజకవర్గంలో 91 వేల కుటుంబాలు ఉన్నాయని మనం ప్రతి కుటుంబాన్ని కలవాల్సిన అవసరం ఉందన్నారు. రెండు రోజుల నుంచి వేగం పుంజుకుందన్నారు. మరో 12 రోజులు మాత్రమే గడువు ఉందని ఖచ్చితంగా ప్రతి డివిజన్లోనూ నాయకులు దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నియోజకవర్గంలో 292 బూత్ లు ఉన్నాయని ప్రతిరోజు బూత్ లో కనీసం 40చేసినా మనం టార్గెట్ రీచ్ అవుతామని ఎమ్మెల్యే అన్నారు. కేఎస్ఎస్ లో అనంతపురం అర్బన్ నియోజకవర్గం టాప్ ప్లేస్ లో ఉండేదని అదే తరహాలోనే సూపరిపాలన కార్యక్రమాన్ని కూడా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ప్రస్తుతం నగరాభివృద్ధికి మంత్రి నారాయణ పూర్తిస్థాయిలో సహకరిస్తున్నారని సుపరిపాలనకు ఆయన ఇన్చార్జ్ మంత్రిగా ఉన్న నేపథ్యంలో మనం మరింత కష్టపడి అనంతపురం నగరానికి నుంచి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, నడిమి వంక, మరువ వంక ప్రొటెక్షన్ వాల్స్ నిర్మాణాలకు సంబంధించి కూడా మంత్రికి విజ్ఞప్తి చేశారు. సుపరిపాలన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి నారాయణ నాయకులకు సూచించారు.





# గుడిపల్లి కేజీబీవీ బాలికల వసతిగృహం నందు పిల్లలకు కరాటే అవగాహన

గుడిపల్లి: జూలై18/(ఏలో సింగం)

గుడిపల్లి కేజీబీవీ బాలికల వసతి గృహం నందు పలు కార్యక్రమాలతో అన్ని సౌకర్యాలతో ముందుకు తీసుకు వచ్చేలా లైన్స్ క్లబ్ అడ్వైజర్ మహేష్ లైన్స్ క్లబ్ అడ్వైజర్ మహేష్ ఆధ్వర్యంలో ఆడపిల్లలకి రక్షణ కొరకై అన్ని విధాలుగా పిల్లలు అవగాహన కలిగి ఉండాలని వారికి తగిన రక్షణ సూత్రాలు కరాటే మాస్టర్ ఏకాంబరం కేజీబీవీ మున్సిపల్ పి మాధవి సమక్షంలో పిల్లలకు తమ పట్ల రక్షణకై ఎలా తమను తాము రక్షించుకోనే విధంగాఅన్ని విధాలుగా పిల్లలు అవగాహన కలిగి ఉండాలని వారికి తగిన రక్షణ సూత్రాలు కరాటే మాస్టర్ ఏకాంబరం కేజీబీవీ మున్సిపల్ పి మాధవి సమక్షంలో పిల్లలకు తమ పట్ల రక్షణకై ఎలా తమను తాము రక్షించుకోనే విధంగా అన్ని టిప్స్ సుమారు పిల్లలకు తమ పట్ల రక్షణకై ఎలా తమను తాము రక్షించుకోనే విధంగా అన్ని టిప్స్ సుమారు270 మంది పిల్లలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు



## పూసపాటి అశోక్ గజపతి రాజుని కలిసిన రాష్ట్ర మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాస్





విజయనగరం ఎల్లో సింగం న్యూస్

గోవా రాష్ట్ర గవర్నర్ గా నూతనంగా నియమితులైన శ్రీ పూసపాటి అశోక్ గజపతి రాజు గారిని కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ కొండపల్లి శ్రీనివాస్

## సేవా చిట్ ఫండ్ బాధితులకు మనవి

సేవా చిట్ ఫండ్ నిర్వాహకులుగా వ్యవహరించి ముఖ్యంగా మధ్య తరగతికి చెందిన అనేక మందిని నమ్మించి మోసం చేసిన మందడపు కోటేశ్వరరావు, అతని భార్య అరుణ, అతని సోదరుడు రమేష్ లలో కోటేశ్వరరావు బాధితుల ఉసురు తగిలి ఊరకుక్క చావుతో నరకానికి పోయినప్పటికీ, అతని భార్య అరుణ టీచర్ గా ఉద్యోగం వెలగబెడుతూ నెలనెలా లక్షకు పైగా వేతనం తీసుకొంటుండగా, అతని తమ్ముడు రమేష్ వేరే ఊర్లో పత్తిత్తు లాగా బల్లప్ ఇస్తూ సుఖంగా జీవిస్తున్నాడు.. సుమారు 40 కోట్లకు పైగా సొమ్ములను వారి నయవంచనపు మాయ మాటలను అమాయకంగా నమ్మి నష్ట పోయిన భాదితులకు మాత్రం రోడ్లు ఎక్కి నిరాహారదీక్షలు చేసి, జిల్లా ఎస్పీ, కలెక్టర్ లకు దండాలు పెట్టి, స్థానిక పోలీస్ అధికారుల కాళ్ళావేళ్ళా పడినా ఇప్పటికీ ఎటువంటి న్యాయం సంగతి దేవుడు ఎరుగు కనీసం ఊరడింపు ఐనా బాధితులకు దక్కలేదు..కనుక పరిస్థితులను సమీక్షించుకొనుటకు తేది: 20-7-2025న ఉ. 9.30 ని.ల నుండి 11 గం.ల మధ్య సమయంలో చర్చించుకొనుటకు బాధితులందరూ తప్పనిసరిగా ఖమ్మం క్రాస్ రోడ్డులో గరిడే కోటేశ్వరరావు గారి పెట్రోల్ బంక్ వెనుక ఉన్న సేవా చిట్ ఫండ్ కోటేశ్వరరావు ఇంటి వద్దకు రావలసిందిగా కోరుతూ.. మీ.. కొల్లు వెంకటేశ్వరరావు, కోదాడ.

## బీఎం గొల్లపల్లె రెవెన్యూ సంబంధించి పట్టాల పంపిణీ కార్యక్రమం





కుప్పం ఎల్లో సింగం 18 జూలై

గౌరవనీయులైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశానుసారం 60 ఏళ్లుగా తీరని సమస్యగా ఉన్న శాంతిపురం మండలం బీఎం గొల్లపల్లె రెవెన్యూ సంబంధించి పట్టాల పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ ఛైర్మన్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పాల్గొనడం జరిగింది. 60 ఏళ్లుగా ఉన్న సమస్యకు పరిష్కారం చూపుతూ శుక్రవారం రైతులకు భూ పట్టాలను పంపిణీ చేయడం జరిగింది. భూమి అన్నది తల్లి లాంటిది.. ఆ భూమిపై రైతుకు ఉన్న ప్రేమ వెలకట్టలేనిది.. అలాంటి రైతు సమస్యను పరిష్కరించేందుకు మాన్యశ్రీ గౌరవనీయులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లిలి ప్రత్యేక చొరవతో సమస్యకు పరిష్కారం చూపడం జరిగింది.మరియు మండల అధ్యక్షుడు,క్లస్టర్ ఇంఛార్జీలు %ఽ% యూనిట్ ఇంఛార్జీలు, ముఖ్యనాయకులు...పాల్గొనడం జరిగింది.

## పులివర్తి నా ని వారి అమ్మగారికి భౌతిక దేహానికి నివాళులర్పించిన కుప్పం మున్సిపాలిటీ కౌన్సిలర్లు

చంద్రగిరి: జూలై 18/(ఎల్లో సింగం)





చంద్రగిరి పులివర్తి నాని వాళ్ళ అమ్మ మరణించడం తో వారి స్వగ్రామం వెళ్లి భౌతిక దేహానికి నివాళులర్పించి పూలమాలలు అర్పించి కుటుంబాని పరామర్శిస్తూ ప్రకటించడం జరిగింది ఈ కార్యక్రమంలో గవర్న మెంట్ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఎమ్మెల్యే నాని తో ఫోన్లో సంతాపం తెలపడం జరిగింది కార్యక్రమంలో కుప్ప%శీ% మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిమ్ దాము , కౌన్సిలర్ ఎమ్మార్ సురేష్, ఎక్స్ ఎన్ పి టి సి ఉమాపతి, నరేష్ పాల్గొన్నారు

# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం లో ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

చందర్లపాడు ఎల్లో సింగం

మండలం కొత్తపాలెం, పొక్కునూరు గ్రామాలలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వివరణ..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒక ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా, చందర్లపాడు మండలం కొత్తపాలెం, పొక్కునూరు గ్రామాలలో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సర్పంచ్, స్థానిక కూటమి నాయకులు, మండల నేతలు మరియు గ్రామ ప్రజలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె, గత ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు మరియు రాష్ట్ర పురోగతికి తీసుకున్న చర్యల వివరించారు.గ్రామాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోంది. గత ఏడాదిలో ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేయడమే కాకుండా, రాష్ట్ర ఆర్థిక స్థితిని బలోపేతం చేసే దిశగా కీలక నిర్ణయాలు తీసుకున్నాము," అని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు, అమరావతి నిర్మాణం, పరిశ్రమల ఆకర్షణ మరియు మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం సాధించిన పురోగతిని ఆమె వివరించారు.ముఖ్యంగా, మహిళల కోసం ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం వంటి సంక్షేమ పథకాలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచాయని ఆమె తెలిపారు. అంతేకాకుండా, "గత ప్రభుత్వం వాగ్దానాలను నెరవేర్చడంలో విఫలమైంది. కానీ, మా కూటమి ప్రభుత్వం ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను చేరవేస్తూ, పారదర్శక పాలనను అందిస్తోంది," అని ఆమె గత రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.స్థానిక కూటమి నాయకులు మరియు మండల నేతలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని, ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు గ్రామస్థాయిలో కృషి చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు ఎమ్మెల్యే సౌమ్య గారిని సన్మానించి, స్థానిక సమస్యలను పరిష్కరించేందుకు తీసుకుంటున్న చర్యలకు





కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా, కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అందించిన సుపరిపాలన అభివృద్ధి ఫలితాలను ప్రజలకు సమర్థవంతంగా తెలియజేయడం జరిగింది.అభివృద్ధి ఫలితాలను ప్రజలకు సమర్థవంతంగా తెలియజేయడం జరిగింది. తంగిరాల సౌమ్య ఈ సందర్భంగా, "ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే మా లక్ష్యం. మీ అందరి సహకారంతో ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దుతాం," అని ఉద్ఘాటించారు.

# గవర్నర్ కు వార్షిక ప్రగతి నివేదిక సమర్పించిన ఎస్టీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ శంకరరావు

విజయవాడ,జూలై 18ఎల్లో సింగం ప్రతినిధి.

రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు కమిషన్ వార్షిక ప్రగతి నివేదికను శుక్రవారం గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ కు సమర్పించారు.గిరిజనులకు మెరుగైన విద్య,వైద్యం,జీవన స్థితి గతులు కల్పించేందుకు కమిషన్ చిత్తశుద్ధితో కృషి చేసిందని రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు ఈ సందర్భంగా గవర్నర్ కు తెలిపారు.కమిషన్ చేపట్టిన కార్యక్రమాలు, ప్రభుత్వానికి చేసిన సూచనలతో పాటు గిరిజనుల స్థితిగతులు ,చేపట్టాల్సిన చర్యలను గవర్నర్ దృష్టికి తీసుకువెళ్లారు.కమిషన్ ఛైర్మన్ గా రాష్ట్రంలో ని ఏజన్సీ ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించడం జరిగిందనీ,ఆయా సందర్భాలలో కమిషన్ దృష్టికి వచ్చిన సమస్యలు, వినతి పత్రాల రూపంలో గిరిజనులు పేర్కొన్న అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి,ఆయా సమస్య ల పరిష్కారానికి కృషి చేయడం జరిగిందన్నారు. క్షేత్ర స్థాయి పర్యటనలలో భాగంగా వివిధ జిల్లా కలెక్టర్లతో సమావేశమై,ఆయా జిల్లా లలో గిరిజనుల స్థితగతులను సమీక్షించి ,తీసుకోవాల్సిన చర్యలు సూచించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా అనేక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడంతో పాటు , కొన్ని ప్రతిపాదనలు కూడా ప్రభుత్వం ముందుంచడం జరిగిందని ఛైర్మన్ శంకరరావు గవర్నర్ కు తెలిపారు.గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు కాపాడుతూ,వారి సహజ జీవన శైలిలో జీవించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించడం జరిగిందన్నారు.గిరిజనుల




జీవితాలతో మమేకమై పనిచేసేందుకు కమిషన్ కు సహకరించినవారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.కమిషన్ ఛైర్మన్ గా ఛైర్మన్ డాక్టర్ శంకరరావు చేపట్టుకున్న చర్యలను గవర్నర్ అబ్దుల్ నజీర్ ఈ సందర్భంగా అభినందించారు.

# స్థాయి సంఘ సమావేశాలు వాయిదా

మచిలీపట్నం, ఎల్లో సింగం ప్రతినిధి.

శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశపు మందిరంలో జరగవలసిన స్థాయి సంఘ సమావేశాలకు జిల్లాలోని జెడ్పిటిసి సభ్యులు ఎవరు హాజరుకానందున సమావేశాలను వాయిదా వేస్తున్నట్లు జిల్లా పరిషత్ సీఈవో కన్నమనాయుడు ప్రకటించారు. శుక్రవారం స్థానిక జడ్పీ సమావేశ మందిరంలో ఆయన డిప్యూటీ సీఈఓ ఆనంద్ కుమార్ తో కలిసి స్థాయి సంఘ సమావేశాలను ప్రారంభించారు. అయితే ఈ సమావేశాలకు ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు హాజరైనప్పటికీ జెడ్పిటిసి



సభ్యులు ఎవరు హాజరు కాకపోవడంతో పెద్యూల్లో ప్రకటించిన సమయం ప్రకారం వేచి చూసి ఒక్కొక్క స్థాయి సంఘ సమావేశం వాయిదా వేస్తూ ప్రకటించుకుంటూ వచ్చారు. తొలిగా, రెండవ స్థాయి సంఘ సమావేశం గ్రామీణాభివృద్ధి, మూడవది వ్యవసాయం, నాలుగవది విద్య వైద్యం, ఆరవదిగా స్త్రీ సంక్షేమం, రక్షణ సమావేశ నిర్వహణ కోసం నిరీక్షించి సభ్యులు ఎవరు హాజరు కాకపోవడంతో భోజనం విరామం ప్రకటించారు. విరామం అనంతరం జెడ్పి సీఈవో ఆరవ స్థాయి సంఘ సమావేశం సాంఘిక సంక్షేమంను ప్రారంభించగా పెడన జడ్పిటిసి సభ్యులు అర్జా వెంకట నగేష్ మాత్రమే హాజరయ్యారు.

# గంగుబూడి గ్రామానికి త్వరలో తారు రోడ్డు వేస్తానని ప్రజలకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే కోళ్ల

## వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ స్థానాలు అఖండ మెజారిటీతో గెలిపించాలి

శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి జూలై 18

శృంగవరపుకోట నియోజకవర్గము లక్కవరపుకోట మండలం గంగ బూడి గ్రామంలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం చేరుకోగా గ్రామ ప్రజలు ఎమ్మెల్యే కోలాకు ఘన స్వాగతం పలికారు ముందుగా ఇంటింటికి విస్తృతంగా తిరుగుతూ కడ పత్రాలు పంపిణీ చేస్తూ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ మరియు అభివృద్ధి పథకాల గురించి వివరిస్తూ అభ్యర్థనలు స్వీకరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోళ్ల మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి పనులను, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు రాబోయే నాలుగేళ్ల కాలంలో గ్రామ పంచాయతీలు ఎలా అభివృద్ధి చేయదలచుకున్నారో ప్రజలకు తెలియజేశారు అలాగే ప్రజల సమస్యలను అడిగి తెలుగుసుకొని సంబంధిత అధికారులకు పరిష్కరించాలని ఆదేశాలిచ్చారు. మరి ముఖ్యంగా గ్రామ ప్రజలకు రోడ్డు కావాలని కోరగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి, గ్రామానికి రోడ్డు త్వరలో నిర్మిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్, ఏఎంసీ చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు, మాజీ జెడ్పీటిసి కరెడ్ల ఈశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కొట్యాడ ఈశ్వరరావు, యూనిట్ ఇంఛార్జ్ గండి శ్రీరామూర్తి, మాజీ ఎంపిటిసి కర్రీ ఈశ్వరరావు,సర్పంచ్ భూపాల్ నాయుడు మరియు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...లి



# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటుదాం

- రాష్ట్ర మంత్రి పొంగులేటి, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి
- కొత్తగూడెంలో స్థానిక సంస్థల సన్నాహాక సమావేశం
- కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం ఇన్ చార్జ్ గా ఎంపీ రఘురాం రెడ్డి నియామకం

భద్రాద్రికొత్తగూడెం జూలై 18 (ఎల్లో సింగం

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక స్థానాల్లో గెలిపించుకుని హస్తం పార్టీ సత్తా చాటుదామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి పిలుపునిచ్చారు. శు క్రవారం కొత్తగూడెంలోని విద్యానగర్ కాలనీలో గల పొంగులేటి క్యాంపు కార్యాలయంలో.... కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళి, తూము చౌదరి, కోనేరు చిన్ని, పెద్దబాబు, డీసీఎంస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, మాజీ జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తిక్ ఆధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గం లోని చుంచుపల్లి, సుజాతనగర్, లక్ష్మీదేవి పల్లి, పాల్వంచ మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశాలకు హాజరై మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ ఇన్ చార్జ్ గా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డిని నియమించినట్లు మంత్రి పొంగులేటి ప్రకటించగా.. కొత్తగూడెం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

**రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటా వివరించండి..**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలైన ఆరు గ్యారెంటీలు, అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి అన్నారు. రైతు రుణమాఫీ, మహిళకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీ గ్యాస్, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్, పేదలకు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం సరఫరా..ఇలా మన పథకాలన్నింటినీ ప్రజలకు వివరించి చెప్పాలని కోరారు.

**ఖజానాను లూటీ చేసిన గత ప్రభుత్వం..**

పదేళ్లు పాలించిన బీఆర్ ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఖజానాను లూటీ చేసిందని, కుంగిన కాళేశ్వరం, దరిద్రపు ధరణి పేరిట ప్రజల సొమ్మునుదుర్వినియోగం చేశారని అన్నారు. ఇచ్చిన హామీలను నిలుపుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని చెప్పారు. అర్హులైన లబ్ధిదారులందరికీ నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లను అందించామని నియోజకవర్గానికి మరో 1,500 ఇందిరమ్మ ఇళ్లను ఇచ్చేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకు సాగుతున్నామని




వివరించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదని అన్నారు.

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చారిత్రాత్మకం**

దేశంలో ఎక్కడా లేని విధంగా బీసీ కులగణన చేపట్టి ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా 42శాతం రిజర్వేషన్ ను అమలు చేసి రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని కూడా నెరవేర్చామని రాష్ట్ర మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి అన్నారు. కొత్తగూడెంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని ఓటు బ్యాంక్ ఉందని.. మన సత్తాను చాటి చెబుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సుజాతనగర్ మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, సొసైటీ చైర్మన్ మండే హనుమంతరావు, పైడా రాజేంద్ర ప్రసాద్, లోశెట్టి నాగార్జున, చుంచుపల్లి మండల మాజీ అధ్యక్షులు కున్సోత్ కిషన్, అచ్చా నాగరాజు, లక్ష్మీదేవిపల్లి మండల నాయకులు పూణేం శ్రీనివాస్, ఏనుగుల అర్జున్ రావు, కొల్లు పద్మ, యాసారపు నర్సింహారావు, పాక్స్ వైస్ చైర్మన్ కూచిపూడి జగన్, పాల్వంచ మండల అధ్యక్షులు కొండం వెంకన్న, యర్రంశెట్టి ముత్తయ్య, జాలే జానకి రెడ్డి, రైల్వే, టెలికాం, ఆర్టిఏ కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, బోదాసు కనకరాజు, బాదర్ల జోషి, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్స్ ఎండి రజాక్, పితాంబరం, డీసీసీ మైనారిటీ జిల్లా సెక్రటరీ ఎండి గౌస్ పాషా, స్థానిక ఎన్నికల నేపథ్యంలో వివిధ గ్రామాలకు స్థానిక ఇంచార్జిలుగా నియమితులైన కొత్తగూడెం మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్ నాయకులు, 4 మండలాల నుండి సమావేశానికి వచ్చిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని మాతృవియోగం

## మాతృమూర్తి లక్ష్మీ భారతి అమ్మ మృతదేహానికి నివాళి అర్పించిన తుడా చైర్మన్

చంద్రగిరి(పాకాల)/జూలై 18/ఎల్లో సింగం

చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని మాతృ మూర్తి లక్ష్మి భారతి వయోభారంతో శుక్రవారం వైకుంఠ ప్రాప్తి పొందారు. విషయం తెలుసుకున్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి కలిసి పాకాల మండలం పులివర్తి వారి పల్లికి చేరుకొని లక్ష్మి భారతి పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం పులివర్తి నాని మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. లక్ష్మి భారతి గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తల్లి పులివర్తి లక్ష్మీభారతి స్వర్గస్తులయ్యారు.. ఈరోజు వారి స్వగ్రామం పులివర్తివారి పల్లి నందు లక్ష్మీభారతి గారి భౌతిక కాయం సందర్శించి నివాళులు అర్పించిన నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ కూటమి నాయకులు రాజకీయ నేతలు పలువురు నాయకులు నివాళులర్పించారు





# సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని రెవెన్యూ రాబడి పెరిగేలా కృషి చేయాలి

**- అధికారులు మరింత బాధ్యతాయుతంగా పనిచేసి ఆదర్శంగా ఉండాలి**

**- ఏళ్ళ తరబడి పనిచేసిన అనుభవంతో శాఖ ప్రగతికి తోడ్పడాలి**

**- పయ్యావుల కేశవ్, ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి**




విజయవాడ, (ఎల్లో సింగం)

మన రాష్ట్రంలో పనిచేస్తున్న వాణిజ్య పన్నుల శాఖఅధికారుల పనితీరు దేశానికే ఆదర్శమని వారు పనితీరులో ఎవ్వరికీ తీసిపోరని ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. శుక్రవారం తాడేపల్లి లోని రాష్ట్ర వాణిజ్య పన్నుల సంస్థ కార్యాలయంలో జేసీ, డీసీ (జాయింట్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ లు) లతో ఏర్పాటు చేసిన రెవెన్యూ వర్క్ షాపు కార్యక్రమానికి ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ తమ అనుభవాన్ని ఉపయోగించి సంస్థ మరింత పురోభివృద్ధి చెంది ఆదాయాన్ని ఆర్జించేలా కృషి చేయాల్సిన ఆవశ్యకత మనందరి పై ఉందని మంత్రి అన్నారు. అధికారులు మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని వ్యాపారాలు చేసుకొనే ఏ ఒక్కరికీ ఇబ్బందులు కలగకుండా జీఎస్టీ పన్నుల రెవెన్యూను పెంచాలన్నారు. ఇందులో ఏ ఇబ్బందులు ఉన్నా ప్రభుత్వ పరంగా అధికారులకు అండగా ఉంటామని తెలిపారు. ప్రభుత్వానికి రాష్ట్రంలో పెట్టుబడులు ఎంతముఖ్యమో అదే విధంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు కూడా అంతే ముఖ్యమన్నారు. గత ఏడాదితో పోల్చుకుంటే ఈఏడాది పన్నుల వసూళ్లలో వృద్ధి సాధించామని ఇందుకు టీమ్ గా పనిచేసిన సిబ్బందిని అభినందిస్తున్నానన్నారు. ఇదే స్ఫూర్తిని మున్ముందు కూడా కొనసాగించాలన్నారు. ఇప్పటికే ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తి అయ్యిందని ఇంకా మరింత బాధ్యతాయుతంగా అధికారులు, సిబ్బంది పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. నెలలోపు శాఖ ప్రగతిలో మార్పులు తప్పనిసరిగా కనిపించాలన్నారు.మన డాటాని ఆధారం చేసుకుని వ్యవస్థలో లోపాలతో పన్నులను ఎగ్గొట్టేవారికి మనం అంటే చూపించాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు పనిచేస్తున్నారన్నారు. అదే స్ఫూర్తిని తీసుకుని నేను కూడా ఎంతో ఇష్టంగా పనిచేస్తున్నానన్నారు. ఇదే స్ఫూర్తితో ఉద్యోగులు కూడా సమర్థవంతంగా తమ సేవలను రాష్ట్రాభివృద్ధి కోసం ఉపయోగించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 5 సంవత్సరాల యాక్షన్ ప్లాన్ తో ముందుకు వెళ్లుతుందన్నారు.ఇతర రాష్ట్రాల నుంచి మన రాష్ట్రంలోకి అక్రమంగా వచ్చే ఆయిల్ తదితర దిగుమతులు చేసుకునే వాళ్ళు పన్ను వసూళ్ళ నుంచి తప్పించుకోకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని వాటిని సమర్థవంతంగా అరికట్టాలన్నారు. అక్రమ రిజిస్ట్రేషన్స్ ను సమర్థవంతంగా అరికట్టే విధంగా ఇతర శాఖలతో కలసి జాయింట్ కోఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేసుకుని సంయుక్తంగా తనిఖీలతో వాటిని సరిచేయాలన్నారు. ఫీల్డ్ లో సమర్థవంతంగా పనిచేసినప్పుడే మనం ఆశించిన రిజల్ట్స్ వస్తాయన్నారు. గత ప్రభుత్వం విధానాల వల్ల ఆర్థిక ఇబ్బందులు మన ప్రభుత్వానికి అందించిందని, వాటిని సరిచేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. వ్యాట్ పన్నులు పెంచేందుకు పనిచేసిన వారికి అవార్డులు అందిస్తామని మంత్రి తెలిపారు. యానాం నుంచి మన రాష్ట్రానికి డీజిల్ దిగుమతి అవుతుందనే సమాచారం ఉందని అలాంటి వాటిపై అధికారులు దృష్టి సారించాలని మంత్రి అధికారులకు సూచించారు. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న పెండింగ్ రెవెన్యూ వసూళ్లను వసూలు చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. సిస్టమ్ లో ఉన్న లోపాలను ఉపయోగించుకుని పన్ను ఎగ్గొట్టే వారిని నుంచి పన్ను వసూలు చేస్తే రెవెన్యూ పెరుగుతుందన్నారు.ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్ మాట్లాడుతూ అధికారులు క్లోజ్ గా మోనటరింగ్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. జీఎస్టీ ఫైలింగ్ అప్పుడు చేసిన డేటా మనకు ఉపయోగపడుతుందన్నారు. అధికారుల అనుభవం శాఖ రెవెన్యూ పెరిగేలా ఉపయోగపడుతుందన్నారు. దేశంలో వేరే రాష్ట్రాలతో పోల్చుకుంటే మన వాణిజ్య పన్నుల శాఖ పనితీరు చాలా మెరుగ్గా ఉందన్నారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని చాలా స్మార్ట్ గా పనిచేయాలన్నారు. ప్రభుత్వం రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి రెవెన్యూ రాబడులు పెరగాల్సి ఉందన్నారు.రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ ప్రధాన కమిషనర్ బాబు ఏ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సమాచారం మరియు ఆన్ లైన్ సమాచారాన్ని ఉపయోగించుకుని రెవెన్యూ రాబడులను పెంచడం జరిగిందన్నారు. గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది రెవెన్యూ వసూళ్లు బాగా పెరిగాయన్నారు. ఇది టీమ్ వర్క్ గా సిబ్బంది అందరూ పనిచేయడం వల్లే సాధ్యపడిందన్నారు. ఏరోజుకారోజు ప్రత్యేక కార్యాచరణతో, పనితీరు సూచికలతో రెవెన్యూ రాబడి పెంచేందుకు కృషి చేస్తున్నామన్నారు. వాణిజ్య పన్నుల శాఖ యొక్క అవిశ్రాంత మరియు వినూత్న ప్రయత్నాల కారణంగా జూన్ 2025 లో నికర %+ూ% వసూళ్లలో 7.10% వృద్ధిని సాధించిందని బాబు ఏ తెలిపారు.కార్యక్రమంలో వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ మరియు కార్యదర్శి రవి శంకర్, రాష్ట్ర పన్నుల ప్రత్యేక కార్యదర్శి సౌమ్య నూతలపాటి, రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ డి. రమేష్, రాష్ట్రంలో ఉన్న వాణిజ్య పన్నుల శాఖకు చెందిన జాయింట్ కమిషనర్లు (జేసీ), డిప్యూటీ కమిషనర్లు (డీసీ) లు, తదితరులు పాల్గొన్నారు.

# ఖచ్చితమైన ఓటర్ల జాబితా రూపకల్పనలో భాగస్వాములుకండి

**- యువ ఓటర్ల నమోదును ప్రోత్సహించండి**

**-బీఎల్‌వో శిక్షణ తరగతులను పూర్తిచేశాం**

**-డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం**



విజయవాడ, (ఎల్లో సింగం)

ఎలాంటి తప్పులు లేని ఖచ్చితమైన ఓటర్ల జాబితా రూపొందించడంలో రాజకీయ పక్షాలు అధికారులకు పూర్తి సహకారం అందించాలని, అర్హులైన యువ ఓటర్లు ఓటు హక్కు కోసం నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలని డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు.కలెక్టరేట్‌లోని ఏవీఎస్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో డీఆర్‌వో లక్ష్మీనరసింహం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 2026, జనవరి 1 రిఫరెన్స్ తేదీగా ప్రత్యేక సమగ్ర సవరణ కోసం ఆదేశాలు జారీఅయినందున దీనికి సంబంధించి తీసుకున్న చర్యలను వివరించారు. ఈ సందర్భంగా డీఆర్‌వో మాట్లాడుతూ ఈసీఐ ఆదేశాల మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రతినెలా సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీఎల్‌వోలకు నియోజకవర్గ స్థాయిలో శిక్షణ తరగతులు నిర్వహించామని, ఇవి విజయవంతంగా ముగిశాయని తెలిపారు. రాజకీయ పార్టీలు తప్పనిసరిగా బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకొని, గుర్తింపు కార్డులు అందజేయాలన్నారు. జిల్లాలో ఏడు నియోజకవర్గాల పరిధిలో 1,792 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని.. వీటిలో 1,200 మంది కంటే ఎక్కువ ఓటర్లు ఉన్నవి 295 ఉన్నాయని.. ఈ అంశాలను మరోసారి పరిశీలించి, అనంతరం హేతుబద్ధీకరణకు ప్రతిపాదనలు రూపొందించనున్నట్లు వివరించారు. మరణించిన, శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్లను బీఎల్‌వోకు తెలియజేయాలన్నారు. ఓటరు జాబితాలో మార్పులు, ఓటరు కార్డులో ఏవైనా తప్పులు ఉంటే వాటికి సంబంధించి దరఖాస్తుల పరిష్కారానికి సహకరించాల్సిందిగా కోరారు. జిల్లాలో ఫారం 6, ఫారం 7, ఫారం 8 అర్జీలకు సంబంధించి ప్రస్తుత వివరాలను తెలియజేసి సమాచారాన్ని రాజకీయ పక్షాలకు అందించారు. దరఖాస్తులను నిర్దేశించిన గడువులోగా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో రాజకీయ పక్షాల ప్రతినిధుల సందేహాలను డీఆర్‌వో నివృత్తి చేశారు.

# జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశం



రాజమహేంద్రవరం,(ఎల్లో సింగం)

శుక్రవారం తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారు జిల్లా కోర్ట్ ఆవరణ లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత , జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్. శ్రీ లక్ష్మీ జిల్లా కోర్టు కార్యాలయం లో జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. హిట్ అండ్ రన్ యాక్సిడెంట్ కేసుల్లో బాధితులకు పరిహారం అందించే విషయంలో సుప్రీం కోర్టు వారి ఆదేశాలను అనుసరించాలని అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి అధ్యక్షతలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు చెందిన రెవెన్యూ అధికారులు మరియు పోలీసు అధికారులు ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారని తెలిపారు."మోటారు వాహనాల చట్టం, 1988? మరియు "హిట్ అండ్ రన్ మోటార్ యాక్సిడెంట్స్ స్కీమ్, 2022" నిబంధనలను అనుసరిస్తూ బాధితులకు పరిహారం అందించేందుకు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు చెందిన రెవెన్యూ అధికారులు మరియు పోలీసు అధికారులు ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారని తెలిపారు."మోటారు వాహనాల చట్టం, 1988? మరియు "హిట్ అండ్ రన్ మోటార్ యాక్సిడెంట్స్ స్కీమ్, 2022" నిబంధనలను అనుసరిస్తూ బాధితులకు పరిహారం అందించేందుకు ఈ కమిటీలో ప్రతి ఒక్కరూ వారి సహకారాన్ని అందించాలని అన్నారు.ఈ సదస్సులో కాకినాడ జిల్లా అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు ఎం.జి.వి భాస్కర్ రావు, చింతూరు అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు ఎం. పంకజ్ కుమార్ , అమలాపురం ఆర్.డి.ఒ కె. మాధవి , కొత్తపేట ఆర్.డి.ఒ పి. శ్రీకర్ , రామచంద్రపురం ఆర్.డి.ఒ డి. అఖిల , పెద్దాపురం ఆర్.డి.ఒ కె.శ్రీరమణి , ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా రెవెన్యూ అధికార్లు మరియు పోలీస్ అధికార్లు, రాజమహేంద్రవరం ట్రాఫిక్ అధికార్లు తదితరులు పాల్గొన్నారు.

# "జర్నలిజం లో డిప్లొమా కోర్సు" సప్లిమెంటరీ పరీక్షలు

**- ఆగస్టు 11 నుంచి 14 వరకు నాగార్జున యూనివర్సిటీ వారితో నిర్వహణ**

**- సి.ఆర్.మీడియా అకాడమి, ఛైర్మన్ శ్రీ ఆలపాటి సురేశ్ కుమార్**

విజయవాడ డెస్క్ (ఎల్లో సింగం)

పాత్రికేయులు, సాధారణ అభ్యర్థుల కోసం సి. ఆర్.మీడియా అకాడమి 2023-24 సంవత్సరంలో నిర్వహించిన "జర్నలిజం డిప్లొమా కోర్సు" సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించేందుకు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ తమ అభ్యర్థన మేరకు అంగీకరించిందని ఛైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో కోర్సులో నమోదై, పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించలేని అభ్యర్థులకు మాత్రమే ఈ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తారని ఆ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. గతంలో నిర్వహించిన నాలుగు పేపర్లకుఛైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో కోర్సులో నమోదై, పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించలేని అభ్యర్థులకు మాత్రమే ఈ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తారని ఆ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. గతంలో నిర్వహించిన నాలుగు పేపర్లకు (1. పత్రికలకు రాయడం, 2. ఎలక్ట్రానిక్ మీడియా నైపుణ్యాలు, 3. కొత్త మీడియా, 4. మీడియా చట్టాలు- నైతికాంశాలు) ఆగస్టు 11 నుంచి 14 వరకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తారు. సప్లిమెంటరీ పరీక్షలకు హాజరు కాగోరే అభ్యర్థులు యూనివర్సిటీ వెబ్ సైట్ %ఒఒఒ.ఖఅబ.ఖఎ.అఅ% లో ఈ నెల 20 వ తేదీ నుంచి ఆన్ లైన్ లో దరఖాస్తులు సమర్పించాల్సి వుంటుందని ఆయన తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేది 31-07-25 కాగా, రూ.100 అపరాధ రుసుముతో 02.08.25 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం యూనివర్సిటీ కల్పించిందని దరఖాస్తు చేసుకునే అవకాశం యూనివర్సిటీ కల్పించిందనితెలిపారు. పరీక్ష రుసుము రూ. 1000 (వెయ్యి రూపాయలు) అభ్యర్థులు యూనివర్సిటీకి చెల్లించాల్సి వుంటుందన్నారు. గుంటూరు నాగార్జున యూనివర్సిటీ ఏ.ఎన్ యూ ఆర్ట్స్ కాలేజ్ (డిపార్ట్మెంట్ ఆఫ్ అఫ్ హిస్టరీ) పరీక్ష కేంద్రంగా పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in